## ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి ముఖంలో సంతోషం



16లో.. మంత్రి దయాకర్‌రావు




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 10, జూన్, 2023 16 పేజీలు


# దొంగలతో దోస్తానా!



2 లో..

పోలీస్ కమీషనర్‌ను కలిసినా భాదితులకు అందని న్యాయం

భూకబ్జా దారులతో చేతులు కలుపుతున్న పోలీసులు

మధ్యవర్తిత్వంతో సెటిల్‌మెంట్‌లకు పాల్పడుతున్న అధికారులు

వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో తీరు మార్చుకోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు

వరంగల్ క్రైం ప్రభాతవార్త వరంగల్ కమీషనర్ నూతన పోలీస్ బాస్ ఎవి.రంగనాథ్ ఐపిఎస్ బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలో పోలీస్ శాఖతో పాటు ఇతర శాఖల అధికారులను రౌడీ షీటర్లు భూకబ్జాదారులకు సస్పెండ్ కేసులు నమోదు చేస్తూ సంచలనాత్మక నిర్ణయాలు తీసుకోవడంతో నగర ప్రజల గుండెల్లో దేవుడుగా నిలిచి పోయాడనడానికి సందేహం లేకుండా పోయింది.

# ములుగు అభ్యర్థిపై వీడని సందిగ్ధం



2 లో..

ములుగు, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు బహిరంగ సభలో ములుగు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనేది ప్రకటించకపోవడంతో ఎమ్మెల్యే అభ్యర్థిపై సందిగ్ధం వీడలేదు. కేటిఆర్ బహిరంగ సభలో బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థినీ ప్రకటిస్తారని అంతా అనుకున్నారు. సుమారు అరగంటకు పైగానే సాగిన కేటిఆర్ ప్రసంగంలో అభ్యర్థి ప్రస్తావన రాకపోవడంతో ఉత్కంఠ అలాగే కొనసాగుతుంది.

# ధాన్యం డబ్బుల కోసం రైతుల ఎదురుచూపులు

నెల రోజులు దాటినా చేతికి అందని డబ్బులు

ఎప్పుడు పడుతాయో తెలియని పరిస్థితి


తరుగు పేరుతో రైతులను దోచుకుంటున్నారు

విత్తనాలు కొనలేని పరిస్థితి రైతులది

చేతులెత్తేసిన ధాన్యం కొనుగోలు ఇంచార్జులు

అయోమయంలో రైతులు

2 లో..



మంగపేట జూన్, ప్రభాతవార్త: రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకుని ధాన్యం డబ్బుల గురించి రైతులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకుంటే డబ్బులు ఎక్కడికీ పోవు రూపాయితో సహా ఎక్కడికి పోవు రైతుల అక్కౌంట్‌లోనే డబ్బులు పడతాయని రైతులు

# రోడ్డు ప్రమాదంలో అన్నాచెల్లెలు మృతి



మృత్యువులోనూ వీడని బంధం

వరంగల్ క్రైం, జూన్ 09, ప్రభాతవార్త: హైద్రాబాద్ ప్రధాన రహదారి ధర్మాసాగర్ మండలం రాంపూర్ గ్రామం ఔటర్ రింగ్ రోడ్‌పై ఢీల్లీ పబ్లిక్ స్కూల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన అన్నాచెల్లెలు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది.

# వన్యప్రాణి మాంసం పట్టివేత..

ఒకరి అరెస్టు..

కేసు నమోదు



16లో..

# సంక్షేమానికి స్వర్ణయుగం కేసిఆర్ పాలన



16లో..

నర్సంపేట, ప్రభాతవార్త : సంక్షేమానికి స్వర్ణయుగం ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన అని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌నందు నిర్వహించిన సంక్షేమ సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపి, ఎమ్మెల్యేతో పాటు వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు.

# దొంగలతో దోస్తానా!

(మొదటి పేజీ తరువాయి..)

అందుకు న్యాయాన్ని పొందిన నగర ప్రజలు పోలీస్ కమీషనర్ చిత్ర పటానికి పాలాభి షేకాలు, అభినందనలు ప్రత్యేక పూజలు నిర్వహించడం సజీవ సాక్ష్యంగా కనిపిస్తుంది.

కమీషనరేట్ పరిధిలోని పలు పోలీస్ స్టేషన్లో భాధితులకు సరైన న్యాయం జరగక పోవడంతో బాధితులు కమీషనర్‌ను కలవడానికి క్యూలైన్లు కట్టడం చూస్తుంటే ఇతర పోలీస్ స్టేషన్లో సామాన్యులకు న్యాయం జరగడం లేదని అందుకు కమీషనర్ గ్రీవెన్స్ సెల్‌కు వచ్చిన సుమారు మూడువేల పిర్యాదులను చూస్తుంటే అర్థం అవుతుంది. కమీషనర్ తీసుకున్న కఠిన నిర్ణయాలతో రౌడీ షీటర్లు భూకబ్జాదారులు అధికార ప్రతిపక్ష నాయకుల్లో వ్యవసాయ వాణిజ్య వర్గాల్లో వణుకు పుట్టి మార్పు కనిపిస్తుంటే స్వంత పోలీస్ శాఖలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని న్యాయం జరగని స్టేషన్లో పిర్యాదు చేసిన బాదితులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

పోలీస్ కమీషనర్ చేస్తున్న న్యాయం సమపాలల్లో జరగడం లేదని ఎమ్మెల్యేల అనుచరులపై అడపా దడపా కేసులు నమోదు చేసి అసలైన కబ్జాదారులను వదిలి పెడుతున్నారని మరి కొందరు వాధిస్తున్నారు.

**చెప్పినట్లు వినాలి లేకుంటే ఇంట్లో ఉండాలి**

**మామునూర్ డివిజన్ పరిధి:**

మామునూర్ డివిజన్ పరిధిలో ఈ మధ్య కాలంలో మూడు దశాబ్దాల క్రితం కోనుగోలు చేసిన ఇండ్ల ప్లాట్లను కొందరు భూకబ్జాదారులు అక్రమ ధస్తావేజుల తయారు చేసి అక్రమనకు పాల్పడుతుండగా సంభందించిన పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా కబ్జాదారులకు వత్తాసు పలికి బాదితులకు అన్యాయం చేశారని అది ఎంత అంటే పోలీసులే సర్వే ఉందని నోటీసులు ఇచ్చారని ఆరోపిస్తున్నారు. పోలీసులు మారినా తమకు న్యాయం జరగడంలో మార్పు రావడం లేదని ఇప్పటికీ నిందుతులకే వత్తాసు పలుకుతున్నారని అందులో ప్రభుత్వ ఉధ్యోగులు ఓ రిటైర్ పోలీస్ అధికారి ప్రాణాలను పలంగా పెట్టి దేశాన్ని కాపాడే సైనికుని స్థలం ఉందని చెబుతున్నారు. మరో పోలీస్ స్టేషన్‌లో ఏకంగా హై కోర్టులో ఉన్న స్థలంలో కబ్జాదారునితో జతకట్టి పోలీస్ సిబ్బందిని కాపలా పెట్టి నిర్మాణం చేయించడం నగరంలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషయం సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియాల్లో కథనాలు వచ్చినా భాదితునికి న్యాయం జరగకపోగా అన్యాయం చేశారని భాదితుడు ఆవేధన వ్యక్తం చేస్తున్నాడు. అదే ఠాణాలో మరో ల్యాండ్ పంచాయితీలో పూర్వ పరాలు తెలిసి కూడా నిందితులకు వత్తాసు పలుకుతూ భాదితునిపై కేసు నమోదు చేసి ఈస్ట్ జోన్ డిసిపి టాస్క్ ఫోర్స్ కార్యాలయాల చుట్టూ తింపి భయభ్రాంతులకు గురి చేశాడని ఇప్పటికీ స్టేషన్ చుట్టూ తింపుకుంటున్నాడని భాధితుడు మానసికంగా ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పుకు తిరుగుతున్నాడు.

**వరంగల్ డివిజన్ పరిధి:**

వరంగల్ డివిజన్ పరిదిలోని ఓపోలీస్ స్టేషన్‌లో ఏకంగా పోలీస్ కమీషనర్‌ను కలిసిన బాదితులను పోలీస్ ఉన్నతాధికారి విడివిడిగా పిలిపించి చర్చల పేరుతో కేసును నీరుగారే ప్రయత్నం చేస్తున్నారని అదే భాదితులు తిరగి పోలీస్ కమీషనర్‌ను లేదా ఐజిని కలిసే ప్రయత్నాలు చేస్తున్నట్లుగా సమాచారం. మరో పోలీస్ స్టేషన్లో నూతనంగా వచ్చినా సిఐ కోర్టులో ఉన్న కేసులో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాదితున్ని భయ బ్రాంతులకు గురి చేస్తున్నారని ప్రచారం జోరుగా సాగుతోంది. అదే పోలీస్ స్టేషన్లో ఇటీవల భకబ్జాల విషయంలో ఎవన్ ఉండాల్సి న నిందితున్ని తప్పించి చివరికి పంపారని రెండో ముధ్దాయిని బలి చేసినట్లు ఆరోపనలు ఉన్నాయి. మరో పోలీస్ స్టేషన్లో తన భూమి కబ్జాచేశారని పోలీసులను ఆశ్రయించగా కబ్జాదారునికి చేయూతను ఇస్తూ ప్రాణభయం ఉంటే ఇంట్లో పండాలి ఎమ్మెల్యే మనిషితో పెట్టుకుంటావా అని బెదిరించాడని బాదితుడు ఆరోపించినట్లు సామాజిక మాధ్యమాల్లో దిన పత్రికల్లో కథనాలు రావడం చర్చనీయాంశంగా మారింది.

# ధాన్యం డబ్బుల కోసం రైతుల ఎదురుచూపులు



(మొదటి పేజీ తరువాయి..)

ఆనంద పడ్డారు అయితే ప్రభుత్వం ధాన్యం ఎత్తిన 48గంటల్లోనే డబ్బులు రైతుల అక్కౌంట్‌లలో పడుతాయని చెప్పిన ప్రభుత్వం ధాన్యం ఎత్తుకెళ్ళి 48రోజులు అవుతున్నా డబ్బులు పడటం లేదని రైతులు లబోదిబోమంటున్నారు. మంగపేట మండలంలో వందలాధి లారీల్లో ధాన్యాన్ని ఎత్తుకెళ్ళి నేడు ధాన్యం డబ్బులు ఎప్పుడు పడతాయాని అడిగితే కొనుగోలు సెంటర్ నిర్వాహకులు తెలియదని సమాధానం చెప్తున్నారని రైతులు పేర్కొంటున్నారు. మంగపేట మండలంలో సుమారు 50కి పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అయితే కొనుగోలు నిర్వహకులు ధాన్యం కోనుగోలు చేయడంలో ఉన్న శ్రద్ద రైతులకు డబ్బులు వేయించడంలో చూపించడం లేదు దీనితో రైతులు ధాన్య ం కొనుగోలు సెంటర్ల ఇంచార్జుల వద్దకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. ఇప్పటి వరకు కేవలం పదుల సంఖ్యలో మాత్రమే ధాన్యం డబ్బులు రైతులకు పడ్డాయని అదికూడా 1లక్ష లోపు ఉన్న వారికి ధాన్యం డబ్బులు జమ చేస్తున్నారని సంబందిత అధికారులు తెలుపుతున్నారు. కొందరు ప్రభుత ్వం ఖజానాలో డబ్బులు లేవని తెలుపుతున్నారని రైతులు పేర్కొంటున్నారు. ఒక వైపు కాలం వ్యవసాయ పనులకు తరుముకుస్తుంది. రైతుల చేతుల్లో చిల్లిగవ్వ లేదు విత్తనాలు కొనుగోలు చేయడానికి వడ్డీలకు తెచ్చి అయినా విత్తనాలు కొనుక్కోవాలని ధాన్యం డబ్బులు వచ్చే వరకు వేచి చూడాలంటే మనకు నచ్చిన విత్తనాలు వేసుకోలేమని రైతులు తెలుపుతున్నారు. ఇప్పటికే మార్కెట్‌లో విత్తనాలు సక్రమంగా దొరకడం లేదని దొరికిన దగ్గరకు వెళ్ళి విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని రైతులు పేర్కొంటున్నారు. ప్రతీ సంవత్సరం రైతులకు ధాన్యం డబ్బులు వేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది. ప్రభుత్వం మాత్రం ధాన్యం తీసుకున్న 48గంటల్లోనే రైతుల అక్కౌంట్‌లో డబ్బులు వేస్తామని తెలుపుతున్న ప్రకటనలు కేవలం ప్రకటనలకే పరిమిత మవుతున్నాయని రైతులు విమర్శిస్తున్నారు. రైతులపై ప్రభుత్వం చవతితల్లి ప్రేమ చూసుతున్నారని అందుకే రైతులకు వేసే ధాన్యం డబ్బులను పట్టించు కోవడం లేదని ఈసారి ధాన్యంలో కోతలు ఉండవని ప్రకటించిన ప్రభుత్వం, అధికారులు ఒక్కో క్వింటాకు 3నుండి 4కేజీల కోత పెట్టారని దీనిని అధికారులు ఛోద్యం చూస్తున్నారని మిల్లర్ల మీద చర్యలు తీసుకోవడం లేదని మిల్లర్లు అందరూ రాజకీయ నేపథ్యం ఉన్న వాల్లే కావడంతో అధికారులు, ప్రభుత్వం వారిని ఏమీ చేయలేక పోతున్నారని రైతులను మిల్లర్లు తరుగు పేరుతో నిలువునా దోచుకుంటుంటే ఎవరూ నోరు మెదపడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే రైతుల అక్కౌంట్‌లో వేయాలని రైతులు కోరుతున్నారు. డబ్బులు ఆలస్యమైతే తహశీల్ధార్ కార్యాలయం ముందు ఆంధోళన చేస్తామని కటింగ్‌ల పేరుతో రైతులను మోసం చేయ వద్దని వారు హెచ్చరిస్తున్నారు.

# ములుగు అభ్యర్థిపై వీడని సందిగ్ధం

(మొదటి పేజీ తరువాయి..)

అయితే ఆయన ప్రసంగంలో చివరగా ములుగు జిల్లాలో పోడు భూముల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి సూచనమేరకు పోడు సమస ్యను పరిష్కరిస్తామని అనడంతో ఇన్‌డైరెక్ట్‌గా కేటిఆర్ ఆమెనే అభ్యర్థి అని చెప్పకనే చెప్పాడా అని పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ములుగు లో జరిగిన కేటిఆర్ సమావేశంలో అభ్యర్థిని ప్రకటిస్తారని అంతా అనుకున్నప్పటికీ సూచన ప్రాయంగా నాగజ్యోతి పేరును ప్రస్తావించారా అనేది కూడా చర్చనీయాంశంగా మారింది. ములుగు జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న వారు సుమారుగా అరడజనుకు పైగానే ఉండగా అందులో పార్టీ నుండి ఆశిస్తున్న ఆశావాదులు, ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ టికెట్ ఆశిస్తున్న వారు సైతం ఉన్నారు. ములుగు మండలానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పోరిక గోవింద్ నాయక్ ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరిస్తూ ములుగు ప్రాంతంలో ఉద్యమానికి ఊపిరిపోశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగాక తనకే ములుగు టికెట్ వస్తుందని అనుకొని ప్రయత్నం చేశారు. అయితే అజ్మీర చందూలాల్‌కు టికెట్ ఇవ్వడంతో అతడు నిరాశ చెందకుండా మద్ధతు ఇచ్చి గెలుపుకు సహకరించారు, ఆ తరువాత 2019లో జరిగిన ఎన్నికల్లో గోవింద్ నాయక్ మళ్లీ బిఆర్ఎస్ పార్టీ నుండి టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నం చేశారు, నియోజకవర్గంలోని ఓ వర్గం అతనికి పూర్తి స్థాయిలో మద్ధతు ఇచ్చి అసంతృప్తిని వ్యక్తం చేశారు. దాదాపు నెలరోజుల పాటు ములుగు ప్రాంతంలో టికెట్ విషయంలో గొడవలు జరిగాయి, అయినప్పటికీ అతనికి ఇవ్వకుండా తిరిగి మాజీ మంత్రి అజ్మీర చందూలాల్‌కు టికెట్ ఇవ్వడంతో కాంగ్రేస్ అభ్యర్థి సీతక్క చేతిలో ఓటమిపాలయ్యాడు. గోవింద్ నాయక్‌కు టికెట్ ఇవ్వనందుకు అతనికి ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టగా ఆదివాసీ గిరిజనులు కోర్టుకు వెళ్లడంతో ఆగిపోయింది. ఆ తరువాత ఇటీవల అతనికి ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవినిఇవ్వడం జరిగింది. కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి సీతక్క బలమైన అభ్యర్థిగా ములుగులో ఉన్నందున ఆదివాసీ గిరిజన అభ్యర్థులనే బరిలో నిలిపి ఎలాగైనా గెలిపించుకోవాలని పార్టీ అధిష్టానం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అదే జరిగితే తాడ్వాయి మండలానికి చెందిన గిరిజన మహిళా, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతిని బరిలో దింపుతారా అనేది వేచి చూడాల్సి ఉంది. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన ఆదివాసీ గిరిజన ప్రముఖ వైద్యులు, డిఎంఅండ్‌హెచ్ఓ డా. అప్పయ్యను కూడా బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. అలాగే ములుగు మండలం రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన మున్సిపల్ అధికారి భూక్య దేవ్ సింగ్ విఆర్ఎస్ తీసుకొని గత ఏడాదిన్నర కాలంగా స్కూల్స్, కాలేజీలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం, పర్యావరణం పరిరక్షణ విషయంలో జూట్ బ్యాగులు పంపిణీ చేయడం జరుగుతుంది. తాను పార్టీలో చేరి టికెట్ కోరనున్నట్లు ఆయన పలువురితో పేర్కొంటున్న తెలుస్తుంది. అయితే భూక్య దేవ్‌సింగ్ మాత్రం ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీ లో చేరలేదు, ఒక వేళ చేరిన సీనియర్లను కాదని అతనికి టికెట్ ఇస్తారా అనేది ప్రశ్నార్ధకం. ఇదిలా ఉంటే ప్రస్తుతం ములుగు నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న వారిలో పోరిక గోవింద్ నాయక్ ముందు వరుసలో ఉన్నాడు. కాగా ములుగులో జరిగిన కేటిఆర్ సమావేశానికి మాజీ మంత్రి స్వర్గీయ అజ్మీర చందూలాల్ కుమారుడు ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డా. ప్రహ్లాద్ ఇన్ని రోజులు పార్టీ కార్య క్రమాలకు దూరంగా ఉండి, కేటిఆర్ సభకు ఆయన హాజరుకావడం జరిగింది. బహిరంగ సభలో ఎవరు కూడా ఆయన పేరు ప్రస్తావించనప్పటికీ కేటిఆర్ మాత్రం సోదరుడు అజ్మీర ప్రహ్లాద్ అని సంబోధించడంతో ఆయన అభిమానులు సభలో కేరింతలు కొట్లాడం జరిగింది. ఇదిలా ఉంటే తాడ్వాయి మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన గిరిజన ఉపాధ్యాయుడు, పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్ పాయం మానేశ్వర రావు గత కొంత కాలంగా పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమాలాకర్ రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డిలతో కలిసి ప్రయత ్నం చేస్తున్నట్లు సమాచారం. అయితే బిఆర్ఎస్ పార్టీ మాత్రం ములుగు జిల్లాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే ్య అభ్యర్థిపై ఎలాంటి ప్రకటన చేయకుండా ఎన్నికల ముందు ప్రకటించే యోచనలో ఉన్నట్లు గా విశ్వసనీయ సమాచారం. ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనేది అధికారికంగా పార్టీ అధిష్టానం ప్రకటించే వరకు సస్పెన్స్ ఇలాగే కొనసాగనుంది.

# రోడ్డు ప్రమాదంలో అన్నాచెల్లెలు మృతి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఘటనకు సంబందించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతులు హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం నాగారం గ్రామానికి చెందిన అన్నాచెల్లెలు పోరెడ్డి సుజిత్ రెడ్డి, పూజ లు హైద్రాబాద్ నుండి బయలుదేరి వారి స్వగ్రామానికి తిరిగి వస్తున్న సంధర్బంలో ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ముందు వెళ్తున్న లారీని వెనక నుండి ఢీకొనడంతో ఇద్దరి తలలకి శరీర బాగాలకు తీవ్ర గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఇరువురి మృత దేహాలను వరంగల్ ఎంజిఎం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మాసాగర్ పోలీసులు తెలిపారు.




# ఉద్యోగులకు పే రివిజన్ కమిషన్ వేసి ఐఆర్ ప్రకటించాలి

వెంకటాపురం (నూగూరు),

ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పే రివిజన్ కమీషన్ కాలం ఈ నెలతో ముగుస్తున్నందున వెంటనే పే రివిజన్ కమీషన్ నియమించి జూలై 1వ తేదీ నుండి ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇంటీరియం రిలీఫ్ ఫండ్‌ను అమలు చేయాలని ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీయు సంఘం ఆవిర్భావం దినోత్స వం పురస్కరించుకొని వెంకటాపురం మండల కేంద్రంలోని ఎస్టీయు భవనంలో సంఘ పతాకం ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా మొదటి వారం రోజులు ఒంటి పూట బడులను ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించాలని కోరారు. విద్యార్థులకు వంద శాతం పాఠ్య పుస్తకాలు అందించాలని తెలిపారు. కోర్టు తీర్పుకు అనుగుణంగా ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని, సీనియర్ న్యాయవాదులతో సంప్రదించి న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కుబేర్‌లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ పటిష్టతకు పనిచేసిన సుందరం మాష్టరును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి సోలం కృష్ణయ్య, జిల్లా బాధ్యులు బందారి జగదీష్, రమణయ్య, రాంబాబు, శేషాచలం, గోవర్ధన్ వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పొంద రామారావు, బాలయ్య, కవి వీరభద్రం, రాంబాబు, సల్లూరి రమేష్ బాబు, సంఘ సభ్యులు, పేరయ్య, వెంకటేశ్వర్లు, సమ్మక్క, శ్యామల, ఉషారాణి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ట్రాలీ ఆటోను ఢీకొన్న ద్విచక్రవాహనం

-ప్రమాద సంఘటనలో ఇద్దరు మృతి

-కొర్లకుంట అలుగువాగు వద్ద సంఘటన

మహముత్తారం, జూన్ 9, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలం కొర్లకుంట గ్రామ శివారులోని అలుగు వాగు వద్ద మధ్యాహ్నం సుమారు రెండు గంటల ప్రాంతంలో గోదావరిఖని నుండ మంగపేటకు పెండ్లి కోసం వెళుతన్న ట్రాలీ ఆటోను ఎదురుగా వస్తున్న కొర్లకుంట గ్రామానికి చెందిన చేరాల అశోక్(32) అనే వ్యక్తి పల్సర్ బైక్ నడుపుతున్న చీరాల



అశోక్ ట్రాలీని ఢీకొట్టాడు. తనముందు ఉన్న కారును ఓవర్ టేక్ చేసి రాంగ్ రూట్‌లో ప్రయాణించి ట్రాలీ ఆటోను ఢీకొట్టాడు. ఈక్రమంలో ట్రాలీ ముందు భాగంలో కూర్చున్న చిల్ల సమ్మక్క అనే మహిళ ప్రమాదం జరిగిన క్రమంలోనే మరణించినట్లు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రాణహానీ కలుగలేదు. సంఘటన స్థలాన్ని మహముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి పరిశీలించి సంఘటన జరిగిన తీరుతో పాటు పూర్తి వివరాలను సేకరించారు. మృతురాలు పెద్దకొడుకు చిల్ల పోషాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు తెలిపారు. సంఘటన స్థలానికి పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు చేరుకొని పరిశీలించి, పోలీసులతో మాట్లాడి మృతులను పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు.




## టూవిలర్ అదుపు తప్పి వ్యక్తి మృతి

పర్వతగిరి, జూన్ 9, ప్రభాతవార్త



టూవిలర్ అదుపు తప్పి ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని వడ్లకొండ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు మృతుడు రాజు తన భార్య రజితలు తన బంధువుల ఇంట్లో గృహ ప్రవేశానికి వెళ్లి అక్కడ గురువారం విందులో పాల్గొని అనంతరం సాయంత్రం 6గంటలకు వడ్లకొండకు కళ్లు తాగి వస్తానని బయలుదేరి రాత్రి పది అయినా రాకపోవడంతో తన తమ్ముడు అయిన నవీన్, కొడుకు రవితేజలు అతన్ని వెతుక్కుంటూ ఇంటికి రాగా ఇండికాడ అతను కనిపించక పోవడంతో అనంతరం గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యంలో వడ్లకొండ ఉప్పరపల్లి దారిలో రోడ్డు పక్కన రాజుబండి పడి ఉండి అతను రోడ్డు పక్కన డిపోయి ఉండగా అంబులెన్స్ 108కు కాల్ చేయగా వారు వచ్చి రాజు మృతిచెందినట్లు నిర్ధారించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## లారీ ఢీకొని దంపతుల మృతి

మరిపెడ, జూన్9, ప్రభాతవార్త

ఇసుకలారీ అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో దంపతులిద్దరు అక్కడికక్కడే మృతిచెందిన విషాదకర సంఘటన మండలంలోని తానంచర్ల గ్రామ శివారు పెట్రోల్‌బంకు సమీపంలో



శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని పూలబజారుకు చెందిన గోగునాధ్ సునిత,గోపి దంపతుల కుమార్తె అంజలికి తునగర్ నారాయణతో గత మూడు నెలల క్రిందట వివాహం జరిగింది. నారాయణ హైద్రాబాద్‌లోని ఒ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. ఈ క్రమంలోనే నారాయణ అంజలి దంపతులు శుక్రవారం ఉదయం ద్విచక్ర వాహనంపై మరిపెడ బంగ్లాకు వస్తున్న క్రమంలో తానంచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని పెట్రోల్‌పంపు సమీపంలోకి రాగానే ఇసుకలారీ ఎదురుగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో దంపతులిద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. మృతురాలు తండ్రి గోపి పిర్యాదు మేరకు మరిపెడ ఎస్సై పవన్‌కుమార్ కేసునమోదు చేసుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న తెల్లరాయి పట్టివేత

-80వేల విలువ గల తెల్లరాయి,లారీ సీజ్

గార్ల, జూన్9 ప్రభాతవార్త:

గుట్టుచప్పుడు కాకుండా లారీలో అక్రమంగా తరలిస్తున్న 80వేల విలువ గల తెల్లరాయి పట్టుబడిన సంఘటన మండల పరిధి పుల్లూరు గ్రామసమీపంలో శుక్రవారం జరిగింది. ఎస్సై బాణోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారు జామున 5.30గం.లకు మండల పరిధి పుల్లూరు సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అటుగా లారీ వస్తుండగా ఆపీ తనిఖీ చేయగా లారీలో తెల్లరాయిని గుర్తించడం జరిగిందన్నారు. అక్రమంగా తరలిస్తున్న నిందితులు గుగులోత్ భీమా, దేవళ్ళ వెంకట గురువులు, దేవళ్ళ వెంకటేశ్వరావు విచారించగా మండల పరిధిలోని కోట్యానాయక్ తండా సమీపంలోని తెల్లరాయి గుట్ట నుండి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారని పెర్కోన్నారు. అక్రమంగా తరలిస్తున్న తెల్లరాయి ఖనిజం సుమారు 80వేల రూపాయల విలువ చేస్తుందని, తెల్లరాయితో లారీని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిందితులు ముగ్గురుపై కేసునమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది, తదతరులున్నారు.

## ఎస్సీవర్గీకరణ కోసం తాడోపేడో తేల్చుకోండి

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 9 ప్రభాతవార్త :



డివిజన్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, ఎంఎస్ఎఫ్, విహెచ్‌పీఎస్ అనుబంధ సంఘాల నియోజకవర్గ సమావేశం ఎంఎస్పీ మండల ఇన్‌చార్జి గోవిందు ఇసాక్ అధ్యక్షతన జరిగింది. శుక్రవారం జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత కోసం మాదిగ జాతి చేస్తున్న ఉద్యమం ప్రస్తుతం చాలా కీలకదశకు చేరిందని అన్నారు. పాలకులకు నిజాయితీ చిత్తశుద్ధి ఇచ్చిన మాటకు కట్టుబడే నైజం లేకపోవడం వల్లనే వర్గీకరణ బిల్లు ఆలసనయం అవుతుందని అన్నారు. వర్గీకరణ ఉద్యమం దక్షిణ భారతదేశం మొత్తం బలంగా విస్తరించిందని, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని దాటివేసి ముందుకువెళ్లే పరిస్థితి పాలకులకు కనపడడం లేదని అన్నారు. చివరి దశలో ఉన్న వర్గీకరణ అంశాన్ని సాధించుకునేందుకు రాజకీయాలకు అతీతంగా దేశానికి మాదిగల ప్రభంజనాన్ని మరొక్కసారి రుచి చూపించాలని కోరారు. అందుకు జాతి ఉద్యమాన్ని పునర్నిర్మించుకోని నిర్మాణాత్మకంగా బలపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ హన్మకొండ జిల్లా కన్వీనర్ నియోజకవర్గ కో ఇన్‌చార్జి గంగారపు శ్రీనివాస్, వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, ఎంఎస్పీ జిల్లానాయకులు సందెన రవీందర్, చాడ ఏలియా, నలిమెల నాగరాజు తదితరుల పాల్గొన్నారు.

## మన ఊరు మనబడి కార్యక్రమం

చిల్పూర్, జూన్ 9 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ రాంరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్నారు. ఎంపీపీఎస్ స్కూల్ పిల్లలకు తెలుగు మీడియంతోపాటు ఇంగ్లీష్ మీడియం అడ్మీషన్స్ ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఇంగ్లీష్ బుక్స్‌తోపాటు స్కూల్ యూనిఫాం కూడా ఉచిత పంపిణీ ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అలాగే విద్యతోపాటు రాగి, జావ, మధ్యాహ్న భోజనం, వారానికి మూడురోజులు గుడ్డుపెట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కేశిరెడ్డి ప్రత్యుషారెడ్డి, అంగన్‌వాడీ టీచర్ తండా కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్‌టీసీ సేవలు అభినందనీయం

- ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి

జనగామ, జూన్ 9 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రజా రవాణ సంస్థ పేదలకు అందిస్తున్న ఆర్‌టీసీ సేవలు ఎంతో అభినందనీయమని జనగామ ఏసీపీ కె.దేవేందర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జనగామ ఆర్‌టీసీ డిపోలో విలేజ్ బస్ ఆఫీసర్స్ కార్యక్రమానికి ఏసీపీ దేవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతి గ్రామంలోని ప్రజలకు అతి తక్కువ ధరలో ఉన్నతమైన ఆర్‌టీసీ సేవలను అందించడం జరుగుతుందని, ఇట్టి సేవలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోని ఆర్‌టీసీకి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ వి.జ్యోత్స్న, విలేజ్ ఆఫీసర్స్ 10మంది, డిపో సూపర్‌వైజర్స్ జి.రాఘవేందర్, హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్(టి), వై.యాదమణిరావు, ఆఫీస్ సూపరింటెండెంట్ ఆర్.యాదగిరి, హెడ్‌కానిస్టేబుల్ ఎ.కిషన్, ఎంప్లాయిస్ వెల్ఫేర్ కమిటీ మెంబర్, ఆఫీస్ సిబ్బంది, డిపో ఉద్యోగులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## 11న జరిగే సదస్సును జయప్రదం చేయండి

జనగామ కల్చరల్, జూన్ 9 ప్రభాతవార్త :

ప్రత్యేక రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ప్రజలను చైతన్యం చేయడంలో భాగంగా తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో ఈనెల 11(ఆదివారం) ఉదయం 11గంటలకు జనగామ జిల్లాకేంద్రంలోని విజయఫంక్షన్‌హాల్ , డాక్టర్ రాజమౌళి ఆస్పత్రి పక్కన నిర్వహించే సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక ప్రతినిధులు, అక్కినపల్లి వెంకటేశ్వర్లు, పిట్టలకుమార్ తెలిపారు. శుక్రవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అనేకమంది ఉద్యమకారులు చేసిన ప్రాణత్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రత్యేక రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశపడిన నిరుద్యోగులకు నిరాశే ఎదురైందన్నారు. ఉద్యమకారులు ఆశించిన ఫలితాలు రాలేదని కొన్నివర్గాలకే ఫలితం దక్కిందని పరిస్థితి మారాలని, దానికోసం ఈనెల 11న 11గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేధావులు, విద్యార్థులు, నిరుద్యోగులు, యువజన సంఘాల నాయకులు, అధికసంఖ్యలో పాలొనగని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు. సమావేశంలో శివరాత్రి దుర్గయ్య, గిరి, ఊరడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కాటారం వార్త

## ఐజేయూ జిల్లా మహసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపిపి

మల్హార్‌రావు, జూన్ 9, ప్రభాతవార్త



ఈనెల 11న ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యుజే(ఐజేయు) ద్వితీయ మహసభ వాల్‌పోస్టర్‌ను మండలకేంద్రమైన తాడిచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఎంపిపి చింతలపల్లి మల్హార్‌రావు, ఐజేయు జిల్లా కోశాధికారి చింతల కుమార్ యాదవ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముడుతనపల్లి ప్రభాకర్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న సింగరేణి కాంట్రాక్ట్ అసోసియేషన్ భవనంలో ద్వితీయ మహసభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి సభకు రాష్ట్ర నాయకులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. సభలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అపరిశ్కృత సమస్యలపై చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లా, కాటారం సబ్ డివిజన్‌లోని జర్నలిస్టులు హజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శెనిగల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు బుర్ర సుధాకర్, కోశాధికారి ఉట్నూరి శ్రావణ్, చొప్పరి రాజు, రాగం కుమార్, ఐత వినయ్‌లు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల బదిలీలు..

### -కాటారం పంచాయతీ కార్యదర్శిగా షగీర్ ఖాన్

కాటారం, జూన్ 9, ప్రభాతవార్త

కాటారం మండలంలో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయినట్లు కాటారం మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య శుక్రవారం తెలిపారు. ప్రతాపగిరి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న యండి.షగీర్ ఖాన్‌ను కాటారం పంచాయతీ కార్యదర్శిగా, కాటారం పంచాయతీ కార్యదర్శిగా ఉన్న ఈ.ఉమాదేవిని ధన్వాడ పంచాయతీ కార్యదర్శిగా, ధన్వాడ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న ఏ.శంకరయ్యను ప్రతాపగిరి పంచాయతీ కార్యదర్శిగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు ఉపేంద్రయ్య తెలిపారు.

## పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరం..

### -ములుగుపల్లి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్

### -అంగన్‌వాడీలలో రాగిలడ్డు, కోడిగుడ్ల పంపిణీ

మహముత్తారం, జూన్ 9, ప్రభాతవార్త

మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ 3కేంద్రాలలో రాగిలడ్డు, కోడిగుడ్లను శుక్రవారం స్థానిక సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, రాజ సమ్మక్క, లక్ష్మీ, ఆయాలు, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.



## కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఛైర్మన్‌గా వొన్న వంశవర్ధన్ రావు

### -అభినందించిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కాటారం, జూన్ 9, ప్రభాతవార్త



కిసాన్ కాంగ్రెస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఛైర్మన్‌గా కాటారం మండలం రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దేవరాంపల్లికి చెందిన ఒన్న వంశవర్ధన్ రావును నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు సంకెట అన్వేష్ రెడ్డి తెలిపారు. ఈమేరకు నియామకపు పత్రాన్ని అందజేసినట్లు వారు ప్రకటించారు. 2001 నుండి 2006వరకు రేగులగూడెం సర్పంచ్‌గా ఒన్న వంశవర్ధన్ రావు సేవలు చేశారని, అదేవిధంగా గత 33సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ పార్టీ నియమ నిబంధనలకు కటుబ్బడి ఉన్నారని వారు తెలిపారు. వారి సేవలను గుర్తించి వంశవర్ధన్ రావుకు కిసాన్ సెల్ జిల్లా ఛైర్మన్ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వంశవర్ధన్ రావు మాట్లాడుతూ..నన్నున్న గుర్తించి నాకు పదవి బాధ్యతలు అప్పగించిన ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుకు, డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులకు, ప్రజాప్రతినిధులకు, కార్యకర్తలకు, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులకు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. దీంతో శ్రీధర్‌బాబు వంశవర్ధన్ రావును శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు డిసిసి అధ్యక్షుడు ఐత ప్రకాష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తెప్పెల దేవేందర్ రెడ్డి, దామెరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్, ధన్వాడ మాజీ సర్పంచ్ కారెంగళ తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మహముత్తారం పట్టణ అధ్యక్షునిగా సుధాకర్ గౌడ్

మహముత్తారం, జూన్ 9, ప్రభాతవార్త



మహముత్తారం మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి సుధాకర్ గౌడ్‌ను యూత్ కాంగ్రెస్ మహముత్తారం పట్టణ యూత్ అధ్యక్షునిగా నియమించినట్లు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈమేరకు ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈసందర్భంగా నియామకమైన సుధాకర్ గౌడ్‌ను నాపై నమ్మకం ఉంచి పదవి కట్టబెట్టినందుకు గాను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో శ్రీధర్‌బాబు గెలుపుకోసం అహర్నిషలు కృషి చేస్తానని తెలిపారు. నియామకానికి సహకరించిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.

## దశాబ్ది ఉత్సవాలతో దగా చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

### వందల కోట్ల ప్రజాధనం వృదాతో ప్రజలకు అదనపు బారం

### కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్

ఎల్కతుర్తి జూన్ 09 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో వందల కోట్ల ప్రజాధనం వృదా చేస్తూ రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో తెలంగాణ ప్రభుత్వం విచ్చల విడిగా ఖర్చు చేస్తుందని ఎన్నికల లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వ ధనాన్ని తమ ఎన్నికల ప్రచారానికి కర్చు చేస్తుందని అన్నారు. ప్రజా ధనం వృదాతో ప్రజలపై అదనపు బారం పడుతుందని తెలంగాణ ప్రజలు మేధావులు కవులు కళాకారులు సామాజిక వేత్తలు ప్రజా సంఘాలు ఆలోచించాలని రానున్న ఎన్నికల్లో బిఆరెస్‌కు బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన కుసుమ సతీష్ బాబు

వరంగల్ జూన్ 09 ప్రభాతవార్త:

వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్ సహోదరి గీతాంజలి ప్రేమ్‌కుమార్‌ల వివాహ మహోత్సవానికి వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు హజరై ఆశీర్వదించి శుభాకాంక్షల తెలియ జేశారు. ఈ వేడుకల్లో మైదం వీరస్వామి, బొడ్డు రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో నిలిచిన మహనేత మల్హార్ రావు

### -పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు

మల్హార్‌రావు, జూన్ 9, ప్రభాతవార్త



ప్రజల కోసం పని చేసి ప్రజా ప్రస్థానంలో ప్రజా సేవలకు అంకితమై ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనాయకుడు స్వర్గీయ బెల్లంకొండ మల్హార్‌రావు అని పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు అన్నారు. శుక్రవారం మండలంలోని కొయ్యూర్‌లో మాజీ ఎంపిపి స్వర్గీయ బెల్లంకొండ మల్హార్‌రావు 33వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు మహనేత విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఆనాడు మల్లారం సర్పంచ్‌గా మల్హార్‌రావు గ్రామ స్థాయి నుంచి ప్రజా సేవకు అంకితమై అంచలంచెలుగా వివిధ పదవులు అలంకరించారని గుర్తు చేశారు. మండల పరిషత్ అధ్యక్షునిగా మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సమయంలో నాడు మావోయిస్టు ప్రాబల్యం ఉన్న అభివృద్ధి విషయంలో రాజీపడలేదన్నారు. ప్రజాసేవకు అర్థం చెప్పిన నాయకుడు మల్హార్ రావు అని, ఆయన చేసిన సేవలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. మలహార్‌రావు మృతి చెందిన ఇంకా ప్రజల గుండెల్లో జీవించే ఉన్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస రావు, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, మాజీ మండల అధ్యక్షుడు యండి తాజోద్దిన్, వాల యాదగిరి రావు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం తెలంగాణ

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త*

సంక్షేమ పథకాల అమలులో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపురం విఆర్ గార్డెన్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా ఏర్పాటు చేసిన సంక్షేమ సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్‌ఫండ్ బీసీ కులాలకు లక్ష రూపాయల చెక్కులను ఆయన పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్న సంకల్పంతోనే సీఎం కేసిఆర్ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమాలను సమంగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా మార్చింది అన్నారు. మన రాష్ట్రం నియోజకవర్గంలో అమలు అవుతున్నదని పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ఆయా పథకాలను ప్రజలకు



వివరించారు. రాష్ట్రము ఏర్పడి పదేళ్లలోనే మన పథకాలు అభివృద్ధి వల్ల దేశానికి ఆదర్శంగా నిలిచారం సీఎం కేసిఆర్ గారి ప్రగతి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చింది. నేడు తెలంగాణ అభివృద్ధి, సంక్షేమాల్లో ఒక మోడల్‌గా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాజనీతిని కనబరుస్తూ పనిచేస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చో తెలిపేందుకు తెలంగాణ ప్రగతి ఒక కొలమానం అని తెలిపారు. నేడు తెలంగాణలో సబ్బండ వర్గాల జీవితాల్లో వెల్లివిరుస్తున్న సుఖసంతోషాలే అందుకు నిదర్శనం. మూడున్నర కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో 44,12,882 మందికి ప్రతి నెల ఆసరా పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఆడపిల్ల పెండ్లి కోసం ఆర్థిక భారంతో కుంగిపోయే నిరుపేద కుటుంబాలను పెండ్లి ఖర్చుల అవస్థలనుంచి గట్టెక్కించడానికి రాష్ట్రంలోని ప్రతీ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం చేయాలని సీఎం కేసిఆర్ నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ వర్గాలకు కళ్యాణలక్ష్మి పథకాన్ని మైనార్టీలకు షాదీముబారక్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఆడబిడ్డ పెండిన ఖర్చులకుగాను, రూ. 100116 ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ శ్రీవాత్స వకోట, డిఆర్‌డిఓ పీడీ సంపత్‌రావు, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బిఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహనాయక్, జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుట్టు నరసింహచార్యులు, పిఏసిఎస్ చైర్మన్ కుందురు రామచంద్రారెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస ధు, ఉపాధ్యక్షులు గబ్బెట బాబు, ఎండి. నయిం సర్పంచ్‌లు, గారే నర్స య్య, సూదుల దేవేందర్, కుక్కల భాస్కర్, చెడుపాక కుమార్, కోదాటి దయాకర్, నలమాశ సారయ్య, ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, ఎంపిటిసిలు భూక్య క్రాంతి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

*రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్తులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కరర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అత్యధునికి సాంకేతిక వసతులు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం స్కాలర్‌షిప్స్, మండల కేంద్రానికి దూరంగా ఉన్న ఆవాస ప్రాంత విద్యార్థులకు ప్రభుత్వ రవాణా చార్జీలు సైతం చెల్లిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం కూడా ఉందని శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో విద్యాబోధన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమం యాదవనగర్‌లోని తల్లిదండ్రులతో ప్రైవేటు పాఠశాలలు వద్ద ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అని ప్రచారం సాగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గాదె ప్రవీణ్‌రెడ్డి, శివపురం వీరభద్రశర్మ, కడగాయు రోహిణి తదితర విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా రాజేంద్రప్రసాద్

*రాయపర్తి, జూన్ 2, ప్రభాతవార్త*



రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్‌గా మండలంలోని పెరికేడ్ గ్రామానికి చెందిన బండి రాజేంద్రప్రసాద్ శుక్రవారం ఎన్నికయ్యారు. ఈ మేరకు ఉత్తర్వుల పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ నవీన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

*పర్వతగిరి, జూన్ 9, ప్రభాతవార్త*




విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఉన్నతులుగా తీర్చిదిద్దాలని ఎంఇవో సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గోపనపల్లి గ్రామంలో జరుగుతున్న మన ఊరు మన బడి అభివృద్ధి పనులను సమీక్షించారు. గ్రామంలో విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లిన ఎంఇవో గ్రామస్తులను ఉద్దేశించి మన ఊరు మన బడి కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్న మౌళిక వనరుల అభివృద్ధి మధ్యాహ్న భోజనం, ఉచిత యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటు పుస్తకాలు, వర్స్ బుక్స్, స్కాలర్‌షిప్స్, డిజిటల్ తరగుతులు మొదలైన పథకాలను వినియోగించుకోవాలంటే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లోనే అడ్మిషన్ పొందాలని అన్నారు. గోపనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగమూర్తి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణచందర్, గ్రామ సర్పంచ్ పంజా మహేష్, ఎంపిటిసి సూర రమేష్, అనంతారం గ్రామ సర్పంచ్ తౌటు దేవేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, వాసవి, అబ్దుల్ గఫర్, కుమారస్వామి, ఫరీద్, శ్రీధర్, సదానందం, ప్రణయ్‌కుమార్, దామోదర్, కరుణాకర్, శ్వేత, అంగన్వాడీ టీచర్లు ఉపేంద్ర సరిత, ఎస్ఎంసీ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వసభ్యసమావేశంలో గళమెత్తిన ఎంపీపీ

*అశ్వాపురం,జూన్09,ప్రభాతవార్త.*

భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత గళమెత్తారు.గత సంవత్స రం జులై మాసంలో గోదావరి ముంపు ప్రాంత ప్రజలను ఒడ్డుకుచేర్చిన పడవ కూలీలకు ఇంతవరకు ప్రభుత్వం డబ్బులు చెల్లించలేదని,మండలంలో పోడు భూముల సర్వే పూర్తిస్థాయిలో జరుగలేదని,గోదావరి ముంపుకు గురైన కొంతమంది ఇండ్లకు నేటివరకు పదివేల రూపాయల పరిహారం అందలేదని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం బాధితులను ఆదుకోవాలని కోరారు.సమావేశంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు ఎం.డి షరీఫుద్దిన్ పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం

**- తెలంగాణ ఆత్మబందు సీఎం కేసిఆర్**

*ప్రభాతవార్త- హన్మకొండ:*

సబ్బండ వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ శాసన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన సంక్షేమ సంబురాల కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలకు ఆసరా నిస్తున్న ప్రభుత్వం. దళితుల జీవితాల్లో వెలుగు నింపేందుకు దళితబంధు, ఆడబిడ్డ పెళ్లికి మేనమామగా కేసిఆర్ అందిస్తున్న సహాయమే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, అన్నదాతకు అండగా ఉండేందుకు రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల విద్యార్థులకు ఉన్నత చదువులు అందించేందుకు గురుకులాలు. బీసీ చేతి వృత్తి కులాలకు ఆర్థిక సాయంగా లక్ష రూపాయలు గొల్ల కురుమలకు గొర్రెల పంపిణి, బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులు విదేశీ ఉన్నత విద్య కోసం మహాత్మ జ్యోతిబాపూలే, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్, బీసీ కార్మికులు, గీతన్నలు, నేతన్నలకు ప్రత్యేక పెన్షన్, ఎస్సీలకు, 100 యూనిట్లు, రజక, నాయిబ్రాహ్మణులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అన్ని కులాలకు ఆత్మగౌరవ భవనాలు, పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న విద్యార్థుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ స్టడీ సర్కిల్ ఏర్పాటు, అన్ని కులాల పండుగలకు ప్రత్యేక కానుకలను తెలంగాణ అందిస్తోందన్నారు. విద్యార్థులందరికి స్కాలర్‌సిప్స్, ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతం, సమీకృత కలెక్టర్లు, పోలీస్ కమీషనరేట్ల అభివృద్ధి,నూతన ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, రెండో విడుత గొర్రెల పంపిణిలో భాగంగా 24 మంది లబ్ధిదారులకు గొర్రెలను పంపిణి చేయడం జరిగిందన్నారు. 108 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు 1,08,12,528 విలువైన చెక్కులను అందజేశారు. జీవో నెంబర్ 58, 59 కింద నిరుపేదలైన వారికి 11 మందికి పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడీషనల్ కలెక్టర్ సుంధ్యారాణి, జిల్లా రైతు బంధు సమితికోఆర్డినేటర్ లలితయాదవ్, మైనారిటీ కమీషన్ మెంబర్ దర్శన్‌సింగ్, కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కాజీపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన చీఫ్‌విప్

*ప్రభాతవార్త- హన్మకొండ:*

కాజిపేట ప్రాంత బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్స వ పూజా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌తో పాటు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాజిపేట ప్రాంత డివిజన్ల కార్యకర్తలకు, ప్రజలకు సులభతరం కోసం ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కాజిపేట ప్రాంత డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు ఈ కార్యక్రమంలో అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. ఐదు డివిజన్ల పార్టీ సమావేశాలు, కార్యవర్గ సమావేశాలు, మీడియా సమావేశాలకు కేంద్రబిందువగా ఈ కార్యాలయం ఉంటుందన్నారు



నర్సంపేట వార్త

# నకిలీ విత్తనాల దందాను కొనసాగిస్తున్న వ్యాపారులపై కఠినచర్యలు తీసుకోవాలి

నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త

నర్సంపేట డివిజన్ కేంద్రంలో జరుగుతున్న నకిలీ విత్తనాల దందాను కొనసాగిస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి ఈర్లపైడి అన్నారు. వరంగల్ జిల్లాలో నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న నకిలీ విత్తన వ్యాపారుల దందాను అరికట్టి నకిలీ విత్తనాలను అమ్ముతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నర్సంపేట ఆర్డీవోకి వినతిపత్రం సమర్పించారు. నర్సంపేట ప్రాంతంలో రైతులు ప్రతి సంవత్సరం మొక్కజొన్న, పత్తి, మిరప, వరి లాంటి నకిలీ విత్తనాలతో నిరంతరము మోసపోయి నష్టపోతున్నారు. నష్టపోయిన రైతులు ఆందోళన చేసినను వ్యవసాయ శాఖ అధికారులు ముందు మొరపెట్టుకున్నను చెవిటి వాడి ముందు శంకం ఊదిన మాదిరిగా ఉంటుందే తప్పా రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదు. రైతుల పక్షాన ఉండాల్సిన వ్యవసాయ శాఖ అధికారులు, నకిలీ విత్తన వ్యాపారులతో కుమ్మక్కై దళారి పాత్రను పోషిస్తున్నారన్నారు. ఈ వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే కృత్రిమంగా విత్తనాల కొరతను సృష్టిస్తూ అధిక ధరలకు అమ్ముకుంటూ రైతులను గుల్ల చేస్తున్నారు. కావున ప్రభుత్వ అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి నకిలీ విత్తనాలను



అరికట్టి నకిలీ విత్తన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు ఈరెల్లి రామచందర్, భూమా అశోక్, బర్ల గౌరయ్య, అజ్మీరా శివరాం, పూల్‌సింగ్, ఎలకంటి కుమారస్వామి, కదారి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన దొంతి

నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త



గుంటూరుపల్లె గ్రామానికి చెందిన సర్పంచ్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ అత్తమ్మ కర్నాటి సీతారామమ్మ మరణించగా మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, జిల్లా కిసాన్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నర్సంపేట మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణ్‌నాయక్, నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బల రమణారెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షులు రావుల మైపాల్‌రెడ్డి, నల్లబెల్లి మండల కార్యదర్శి గజ్జి రాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య, చెన్నారావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, మహేశ్వరం సర్పంచ్ నిరంజన్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామకాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మంత్రి సత్యవతిరాథోడ్‌ను సన్మానించిన అంగన్‌వాడీ టీచర్స్

నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త



తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమం కోసం నర్సంపేటకు విచ్చేసిన మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సత్యవతి రాథోడ్‌ని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంగన్‌వాడి ఈచర్స్ అండ్ హెల్పర్స్ యనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్ల భారతి నేతృత్వంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మొక్కను బహూకరించారు. సన్మానించిన వారిలో ప్రాజెక్ట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గొర్రె రాధ, బత్తిని శిరీష, ప్రాజెక్టు నాయకులు వి.కస్తూరి, పి.సుధ, మల్లికాంబ, ఎస్తర్ ఉన్నారు.

# పదోన్నతి పొందిన సిబ్బందికి ఘనంగా వీడ్కోలు

నెక్కొండ, జూన్ 9, ప్రభాతవార్త

మండలంలోని అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి శుక్రవారం ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలుగా అరుణకుమారి యాదమ్మలు పనిచేశారు. ఇటీవల అరుణకుమారి హనుమకొండ జిల్లా రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి యాదమ్మ, ఎలుకతుర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సూపర్వైజర్లుగా పదోన్నతిపై వెళ్లారు. వీరిద్దరికి శుక్రవారం వైద్యాధికారి డాక్టర్ అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి బదిలీలు, పదవి విరమణ తప్పదు అన్నారు. ఎక్కడ పనిచేసిన సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలతో మమేకమై మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అలాంటి వారిని ప్రజలు ఎప్పటికి మర్చిపోరన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సు



సునీత, సూపర్వైజర్ రాజు, ఫార్మసిస్టు శ్రీనివాసచారి, సిబ్బంది వినోద సుజాత, ప్రభా కరుణ, దివ్య, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమంలో ముందున్న గీతన్నలకు అన్యాయం

నల్లబెల్లి, జూన్ 9, ప్రభాతవార్త

తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో తమకంటూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుండి ఉద్యమించిన గీతన్నలకు అన్యాయం జరిగిందని మోకు దెబ్బ మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రాజ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ గౌడ కులస్తులను అవమానపరిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తులను ప్రోత్సహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేసే లక్ష రూపాయల ఆర్థిక సహాయంకు సంబంధించిన జాబితాలో గౌడ కులస్తులను చేర్చకపోవడం యావత్ గౌడన్నలను అవమానపర్చడమే అని ఆయన దుయ్యబట్టారు. గౌడ కులస్తులు బీసీలు కారా..? ఎందుకు ఈ జాబితాలో ప్రభుత్వం చేర్చలేదని సూటి ప్రశ్న వేశారు. ప్రభుత్వం కుల గజ్జితో కులాలను విడదీసి కొన్ని కులాలను అవహేళన చేస్తూ రాజకీయ పబ్బం గడుపుతుందన్నారు. కులవృత్తిదారులకు ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని అందులో గౌడ కులస్తులకు అందించక పోవడం బాదాకరమన్నారు. ప్రాణాలను సైతం అరచేతిలో పెట్టుకొని ఆకాశమంత చెట్టుపై ఎక్కి కుటుంబాన్ని సైతం పక్కకు పెట్టి జీవితంతో పోరాడే వ్యక్తి





రాష్ట్రంలో దేశంలో ఒక్క గౌడన్న అని ఆయన గుర్తు చేశారు. అలాంటి వ్యక్తికి బతికున్నప్పుడు లేని ఆర్థిక చేయూత చనిపోయిన తర్వాత పరిహారం అందించడం విడ్డూరమన్నారు. తెలంగాణ ప్రాంతంలో అత్యధిక ఓట్ల శాతం ఉన్న గౌడ కులాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రస్తుల కులవృత్తులను ప్రోత్సహించే జాబితాలో బేషరతుగా గౌడ కులస్తులను చేర్చి వారికి సైతం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహించాలని లేని పక్షంలో మోకు దెబ్బ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# వ్యవసాయ బావిలో పడి డ్రైవర్ దుర్మరణం

చెన్నారావుపేట, జూన్ 9, ప్రభాతవార్త

వ్యవసాయ బావిలో పడి డ్రైవర్ దుర్మరణం చెందిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారు మేగ్యతండాకు చెందిన అజ్మీర కీమా(45) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసేవాడన్నారు. ఇందులో భాగంగానే కీమా రాత్రి నుండి తెల్లవారు జాముపరకు తండాకు చెందిన బానోతు రవి పంట భూమిలో దున్నే పనులు చేశాడన్నారు. ఈ క్రమంలో ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో ట్రాక్టర్‌తో సహా పడిపోయాడన్నారు. సమీపంలోని గణేష్ అనే వ్యక్తి సమాచారం ఇవ్వగా వెళ్లి చూసే సరికే అప్పటికే మృతిచెంది ఉన్నాడన్నారు. మృతుడికి భార్య లలిత, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు.

### ప్రమాదానికి కారకుడైన వ్యక్తిపై కేసు నమోదు....

ప్రమాదానికి కారకుడైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహేందర్ పేర్కొన్నారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామన్నకుంట వద్ద ద్విచక్ర వాహనం మీద వస్తున్న కట్టయ్య, కోడె రవి అనే వ్యక్తులను బొలేర వాహనం అజాగ్రత్తగా నడుపడం వల్ల ప్రమాదం జరిగిందన్నారు. దీంతో ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొలెరో వాహనం డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వెంకటాపురం (నూగురు), ప్రభాతవార్త :
ఏజెన్సీలోని గిరిజన గ్రామాల ప్రజలు అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఆలుబాక పంచాయితీలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. మావోయిస్టు ప్రాభవిత ప్రాంతంలో అనేక సమస్యలను ఉన్నాయి. ఈ ప్రాంతంలో పోలీసు సీఆర్పీఎఫ్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేసి కొన్ని సమస్యలను పరిష్కరించామని అన్నారు. మావోయిస్టులు అమాయక గిరిజనులకు వాడుకొని వారి కార్యకలాపాలను నిర్వహించేందుకు వాడుకుంటున్నారని అన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీసు స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. మావోయిస్టులను ఆశ్రయించి ఇబ్బందులు పడవద్దని సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో పోలీసులు నింతరం ఉంటారని అన్నారు. అనంతరం మెగా హెల్త్ క్యాంపు ఆయన ప్రారంభించారు. ఈ క్యాంపులో కలిపాక, ముత్తారం, పెంకవాగు,




సీతారామ్‌పురం గ్రామాలకు చెందిన సుమారు 300ల మంది వైద్యపరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాయం రమణ, సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మీ, ఓఎస్డీ అశోక్, ఏఎస్పీ సంకీర్త్, సీ.ఐ శివప్రసాద్, ఎస్సైలు కొప్పుల తిరుపతిరావు, రేఖ అశోక్, హరీష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే సీతక్క

గోవిందరావుపేట, ప్రభాతవార్త :
గోవిందరావుపేట మండలంలోని పసరా గ్రామంలో పీఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం బుర్ర వేణు కుమార్తె కుమారుడు పంచ కట్టు, నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి ఎమ్మెల్యే సీతక్క హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఉజ్వల భవిష్యత్తులో చక్కగా రాణించాలని ఎలాంటి ఆటంకాలు లేకుండా భవిష్యత్తు కొనసాగాలని దీవించారు. అదేవిధంగా కొండిరెడ్డి చెన్నారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరుగుతున్న తాడ్వాయి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు గంటా సాయిరెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్ళంటే నూరేళ్ళ పంట అని వధువరులు ఒకరినొకరు అర్థం చేసుకుని కలకాలం కాపురం ఉండాలని దీపించారు. ఈ



కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్, ఇంత క్రింతి,గ్రామ అధ్యక్షులు, ఉపసర్పంచ్ బద్దం లింగారెడ్డి, సదా శివుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు మీరెక్కడా

గోవిందరావుపేట, ప్రభాతవార్త :
ప్రజాప్రతినిధులు మీరు ఎక్కడ అని .. రైతుల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్నవరం సరస్సు సాగునీరు పారకమైన కాలువలను ప్రజాప్రతినిధులు కన్నెత్తి చూడడం లేదని రైతులు ఆగ్రహ వ్యక్తం చేస్తున్నారు. అయితే రైతులు పండించే పంటలో లాభం రాకపోయినా కనీసం పెట్టుబడి వచ్చిన కూడా ఒక్కోసారి సరిపెట్టుకుంటూ ఉంటారు ఎందుకంటే మళ్ళీ పంటలోనైనా లాభం వస్తుందనే ఆశతో రైతు పంటను మొదలుపెడతాడు. కానీ చేతికొచ్చే పంట ఎండిపోయి తను పెట్టిన పెట్టుబడి రాకపోతే రైతు పరిస్థితి ఏంటి మరి ఇంకా కౌలు రైతు పరిస్థితి దారుణంగా మారిపోతుంది. గోవిందరావుపేట మండలంలో సాగునీటికి ప్రధాన వనరుగా లక్నవరం సరస్సు ఉంది. 8700



ఎకారకు పైచిలుకు సాగునీరును అందిస్తుంది. అయితే సాగునీరు మాత్రం చివరి పారకం వరకు అందడం లేదు. పోయిన సంవత్సరం వర్షాలు అధికంగా పడడంతో కాలువలకు గండ్లు పడడంతో ప్రతి కాల్వకు గండ్లు పడి నీరుమొత్తం వృదాగా పోయి చివరి పొలాలకు నీరు అందక పొలాలు ఎండిపోయాయి.

## అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రైవేటు విద్యాసంస్థల హోర్డింగ్‌లను తొలగించాలి -ఎస్ఎఫ్ఐ

మంగపేట రూరల్, ప్రభాతవార్త :
అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రైవేటు విద్య సంస్థల హోర్డింగ్ ఫ్లెక్సీలను తొలగించాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కార్యదర్శి టీ.ఎల్.రవి మాట్లాడుతూ .. మండలంలో రాజుపేట ఎక్సలెంట్, రాధిక విద్యాసంస్థలు కొత్తగూడెం జిల్లా బయ్యారం గ్రామం విద్యా సంస్థలు, మగువపేట మండలం రాజుపేటలో ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా రెచ్చిపోయి హోర్డింగ్ ఫ్లెక్సీలను నగరంలో పెద్దఎత్తున ఏర్పాటు చేసి ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా విద్యా శాఖ అధికారులు పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా విద్యాశాఖ అధికారులు పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థల వేలలో మూతపడ్డాయని అన్నారు. ప్రభుత్వ విద్య సంస్థలను దెబ్బతీయడమే లక్ష్యం పెట్టుకుని అక్రమంగా ఎలాంటి విద్యాశాఖ అధికారులు అనుమతులు లేకుండా రాజుపేటలో విచ్చలవిడిగా హోర్డింగ్‌లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి దొంగ ప్రచారాలు ప్రైవేటు విద్యాసంస్థలు ప్రచారం చేరస్తున్నాయన్నారు. విద్యార్థులను వారి



తల్లిదండ్రులను మభ్యపెడుతూ మా విద్యాసంస్థలో మీరు జాయిన్ కావాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఈ విషయంపై మండల విద్యాశాఖ అధికారులు స్పందించి రాజుపే.టలో అక్రమంగా ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లను ఫ్లెక్సీలను తొలగించి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు నవదీప్, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బరిగలాని పల్లిలో బడిబాట కార్యక్రమం

ములుగు, జూన్ 9, ప్రభాతవార్త :
మండలంలోని బరిగలాని పల్లెలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు మాటా ్డడుతూ గత కొన్నేళ్లుగా పాఠశాలలో విద్యార్థులకు విద్య నైపుణ్యాలు, ప్రయోగ పాఠాలు, ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నేర్పిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా 2 జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడి గ్రుడ్లు అందిస్తారని, మీ పిల్లలను చేర్పించాలని ఆయన కోరారు. సర్పంచ్ గరిగ లత నర్సింగరావు మాట్లాడుతూ గ్రామస్థులు ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. వేలకు వేల ఫీజులు చెల్లించి ఆర్థికంగా నష్టపోరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ కాయిత రమేష్, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, శిరిష, తల్లిదండ్రులు వీరబోయిన రాజేందర్, నరేష్, శ్రీధర్, సతీష్‌లు పాల్గొన్నారు.






## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీచైర్మన్

వెంకటాపూర్(రామప్ప), ప్రభాతవార్త :



ములుగు నియోజకవర్గంలో వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతిరెడ్డి అనూజ్‌రెడ్డి తండి చంద్రారెడ్డి ఇటీవల మృతిచెందడంతో 5వ రోజుల కార్యక్రమానికి ములుగు జడ్పీచైర్మన్ కుసుమ జగదీశ్వర్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ఆత్మీయులు కాలం చేస్తే కుంగిపోకుంట మనోధైర్యంతో ముందుకు సాగాలని జడ్పీచైర్మన్ జగదీశ్వర్ అన్నారు. వారి కుటుంబానికి పార్టీ ఎప్పటికి అండగా ఉంటుందని వారి కుటుంబసభ్యులకు మనోధైర్యం కల్పించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వెంకటాపూర్ మండలం అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గోవిందనాయక్, జడ్పీవైస్‌చైర్మన్ నాగజ్యోతి, ములుగు జడ్పీటీసీ సకినాల భవానీ, స్థానిక సర్పంచ్ ప్రసాదరెడ్డి, సీనియర్ నాయకులు బాపాపేణి, నిరంజన్, తుమ్మ మల్లారెడ్డి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## వార్డుమెంబర్ నారాయణకు పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ నేతలు

తాడ్వాయి, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (వార్డు సభ్యులు) మోకాళ్ళ నారాయణ గత కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని, హైద్రాబాద్‌లో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుని ఇటీవల కొన్ని రోజుల క్రితం వారి స్వగ్రామం అయిన తాడ్వాయిలో వారి నివాసం వద్ద తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల కమిటీ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకుని ఆర్థిక సహాంగా రూ.5వేలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అరెం లచ్చు పటేల్, సహాకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య, తాడ్వాయి సర్పంచ్ ఇర్ప సునీల్‌దొర, తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు బోర్డులు ఏర్పాటుచేశారు...

## రియల్‌ఎస్టేట్ వ్యాపారి తొలగించారు

చెన్నారావుపేట, జూన్ 9, ప్రభాతవార్త

ఎలాంటి అనుమతి లేకుండా లేఔట్‌లు చేస్తున్నారని ఇది చట్టవిరుద్ధమైనందున తగిన చర్యలు తీసుకుంటామని సంబందిత గ్రామ పంచాయతీ అధికారులు హెచ్చరిక బోర్డులు నాటగా సంబందిత రియల్ ఎస్టేట్ వ్యాపారి తొలగించిన సంఘటన స్థానిక పాతముగ్ధుంపురం గ్రామంలో శుక్రవారం నెలకొంది. గ్రామ పరిధిలోని ప్రధాన రహదారి చెంతనే వట్టెవాగును ఆనుకొని ఇటీవలే ఓ బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి భూములు విక్రయించేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. ఇందుకు రెవిన్యూ, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా ఫ్లాట్లు విక్రయించేందుకు హద్దులు గుర్తించి ఫ్లాట్లు సిద్ధం చేశారు. ఇట్టి ప్రాంతం లేలెవల్ కాజ్వేకు, వట్టెవాగుకు చెంతనే ఉంటుంది. దీంతో ముగ్ధుంపురం ఊరచెరువు మత్తడి పడిందంటే ఈ ప్రాంతం ముంపుకు గురవుతుంటుంది. ప్రధాన రహదారిపై వరద ప్రవహిస్తుండగా రాకపోకలు నిలిచిపోతాయి. దీంతో ఈ ప్రాంతం విక్రయాలకు తీసిన భూమి అంతా వరద మంపులో ఉంటుంది ఇలాంటి భూమిని సదరు రియల్ ఎస్టేట్ వ్యాపారి, కుమక్కై విక్రయాలు చేపట్టారు. ఇలాంటి కార్యకలాపాలు చేయడం చట్టవిరుద్ధమని తెలిసినప్పటికి సదరు వ్యక్తి ఇష్టా రాజ్యాంగా ఫ్లాట్లు సిద్ధం చేసి పేపర్‌లో మ్యాప్‌లు గీసి విక్రయాలు చేశారు. హెచ్చరిక బోర్డులు నాటిన అధికారులు....

కాగా ఇట్టి విషయాన్ని గమణించిన స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి శంషోద్దిన్ తన సిబ్బందితో శుక్రవారం ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ఫ్లాట్లు విక్రయిస్తున్నందున ఇది నేరమని వారు పేర్కొన్నారు. ఇందుకు చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరిక బోర్డులు నాటారు. నాటి వెళ్లాక సదరు రియల్ వ్యక్తి ఆ ప్రాంతానికి చేరుకున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు నాటిన హెచ్చరిక బోర్డును తొలగించారు. దీంతో ఆ ప్రాంతం ఎప్పటిలాగానే ఉండిపోయింది. అటు అధికారులు నాటడం ఇటు వ్యాపారులు తొలగించడం స్థానికంగా చర్చంశనీయంగా మారింది. ఇప్పటికైనా స్థానిక ఉన్నతాధికారులు స్పందించి బాద్యులపై చర్యలు తీసుకొని అట్టి భూములు విక్రయం కాకుండా చూడాలని పలువురు పేర్కొన్నారు.





# ట్రాఫిక్‌తో ప్రజల ఇబ్బందులు

## చోద్యం చూస్తున్న అధికారులు

### జిల్లా కేంద్రమైన మారని తీరు

### వైఫల్యానికి కారకులేవరు..?

మహబూబాబాద్, జూన్9, ప్రభాతవార్త

మహబూబాబాద్ రెవెన్యూ డివిజన్‌గా ఉన్నప్పుడు ప్రజలు ట్రాఫిక్‌తో ఇబ్బందులు ఉండేవి కావు. కాని ఇప్పుడు మహబూబాబాద్ నూతన జిల్లాగా ఏర్పడిన తర్వాత జిల్లా కార్యాలయాలు, మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాలలతోపాటు వివిధ శాఖల కార్యాలయాలు ఏర్పడడంతో జిల్లా కేంద్రంలో జనాభా రద్దీ పెరుగడంతో విపరీతంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. జిల్లాకేంద్రంలోని నెహ్రూసెంటర్ నుండి మార్కెట్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపుల తోపుడుబండ్లు ఉండడం, పక్కనే రైల్వేస్టెషన్ ఉండడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వాహనదారులు వాపోతున్నారు. ఈశ్వర్‌వాచ్‌కో ప్రక్కన ఉన్న పండ్లబండి వలన రైల్వేస్టేషన్‌కు వెళ్లాలంటే తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జనాభా రద్దీగా ఉండే శ్రీనివాసటాకిస్ సెంటర్‌లో బాలాజీ స్వీట్‌హౌజ్ ముందు ఉన్న రోడ్డు మద్యలో వాహనాల పార్కింగ్ స్థలంలో తొపుడుబండ్లు పెట్టడం వలన వాహనదారులు న్యూట్రన్ తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంటున్నారు. పల్లెలనుండి వివిధ పనులపై ప్రజలు జిల్లాకేంద్రానికి రావడంతో రద్దీ విపరీతంగా పెరిగిపోతుందన్నారు. దీనికి తొడు తొపుడుబండ్లతో తీవ్ర ఇబ్బందులకు గురమవుతున్నామని వాహనదారులు, పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. వాపోతున్నారు. జిల్లాకేంద్రంలో రోడ్ల వెడల్పు చేపట్టినప్పటికీ పాతపద్ధతిగానే రోడ్ల పరిస్థితి ఉందంటున్నారు. పోలీసులు పలుమార్లు చిరు వ్యాపారస్థులకు ట్రాఫిక్ నిబందనలు పాటించాలని అవగాహన కల్పించినప్పటికీ వారి తీరు యదావిదిగానే కొనసాగుతుంది. ఈ వైఫల్యానికి కారకులేవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీంతోపాటు వ్యాపారస్థులు పెద్దపెద్ద భవనాలు నిర్మించుకొని కనీసం పార్కింగ్ స్థలాలు కేటాయించకపోవడంతో సమస్య మరింత ఉత్పన్నమవుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిపెట్టి అనేక సంవత్సరాలుగా నెలకొని ఉన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి వాహనదారులకు, సామాన్య ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. ట్రాఫిక్ సిబ్బందికి తొడుగా మున్సిపల్ అధికారులు కూడా సహకారం అందిస్తే రోడ్డుకు ఇరువైపుల ఉన్న ట్రాఫిక్ సమస్యను సులభంగా పరిష్కరించవచ్చని పట్టణవాసులు అంటున్నారు.





# గ్రూప్-I పరీక్షల నిర్వహణపై అవగాహన పొందాలి



మహబూబాబాద్, జూన్9, ప్రభాతవార్త

ఈ నెల 11న నిర్వహించే గ్రూప్‌వన్ పరీక్షల నిర్వహణపై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శుక్రవారం ఐడిఒసిలోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రూప్‌వన్ పరీక్షలకు 13కేంద్రాలు ఏర్పాటు చేయగా 4046మంది పరీక్షకు హాజరవుతున్నందున పటిష్టంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పరీక్ష సమయం ఉంటుందని అభ్యర్థులు 8.30గంటల నుండే పరీక్ష హాలుకి చేరుకోవాలన్నారు. ఆర్టీసీ అధికారులు అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి సకాలంలో బస్సులు నడుపాలన్నారు. పరీక్షలు వ్రాసే అభ్యర్థులు బూట్లు వేసుకొని రావోద్దని, అదేవిధంగా ఆధునిక సాంకేతిక వస్తువులు పరీక్ష కేంద్రంలోనికి తీసుకరాకూడదని, సెల్‌ఫోన్‌ల అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రం చుట్టూ పటిష్టమైన భద్రత కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రంలో త్రాగునీటి సౌకర్యం, వైద్యశిభిరం, నిరంతర విద్యుత్ తప్పనిసరిగా ఉండాలన్నారు. పరీక్ష సమయం పూర్తయ్యేవరకు అభ్యర్థులను ఎవరు బయటకు రానియ్యరాదని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి నర్మద, విద్యాశాఖ అధికారి రామారావు, మున్సిపల్ కమీషనర్‌లు, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**-గ్రూప్‌వన్ పరీక్షకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు:**

ఈ నెల 11న నిర్వహించే గ్రూప్‌వన్ పరీక్షకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు మహబూబాబాద్ ఇంచార్జ్ డిఎస్పి రమణబాబు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రానికి 100మీటర్ల వరకు 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. చుట్టుప్రక్కల జీరాక్స్ సెంటర్‌లను మూసివేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు హాల్‌టికెట్‌తోపాటు ఎదో ఒక గుర్తింపుకార్డును తమ వెంట తెచ్చుకోవాలన్నారు. ఓఎంఆర్‌షీట్‌లో తప్పులు సరిచేసేందుకు వైటనర్, చాక్‌ఫౌడర్, బ్లేడ్, ఎరేజర్ లాంటివి వాడితే డిస్క్వాలిఫై చేస్తారన్నారు.

# కేసిఆర్ పాలనతో గ్రామాలకు మహర్ధశ

### నాగారం శివాలయంలో ప్రత్యేక పూజలు

### నిర్వహించిన మంత్రి, ఎమ్మెల్యే, కలెక్టర్



నెక్కొండ, జూన్ 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌తో పాలనతో గ్రామాలకు వహర్ధష సంతరించుకుందని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని నాగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథులుగా మంత్రి సత్యవతిరాథోడ్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దంపతులు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ అభివృద్ధిలో భాగంగా నూతన బీటీ రోడ్డు, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నాగారం నుండి పాతతండా వరకు బీటీ రోడ్డును 120లక్షలతో, నాగారం నుండి భవానిగడ్డ తండా వరకు బీటీ రోడ్డును 78లక్షలతో, ట్రైబల్ వెల్ఫేర్ రోడ్డు నుండి నక్కలగుట్ట తండా వరకు బీటీ రోడ్డు 214 లక్షలతో, ఫ్లోర్ డ్యామేజ్ నిర్మాణం కొరకు రూ. 110 లక్షలు, ఈజీఎస్ ద్వారా సీసీ రోడ్లకు 10లక్షలతో మంజూరైన రోడ్లకు వారు శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ, హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య, ఎంపిటిసి, సర్పంచ్, క్లస్టర్ బాద్యులు, ఆలయ కమిటీ బాద్యులు ఇతర ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సమగ్ర అభివృద్ధి, సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యం

### నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా

### రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి జూన్ 9 ప్రభాతవార్త :

ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్న సంకల్పంతోనే సీఎం కేసీఆర్ రాష్ట్రంలో పలు అభివృద్ధి పథకాలతోపాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేస్తూ ప్రజల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడుతున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా సంక్షేమాల సంబరాలలో శుక్రవారం పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన వివిధ అభివృద్ధి పథకాల లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాలకు సరిపోయే విధంగా వారి అభివృద్ధిలో భాగమవుతూ అనేక పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని వాటి ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమే కాకుండా అభివృద్ధి కూడా జరుగుతున్నదని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమాలను సమంగా అమలుచేస్తూ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా మార్చిందన్నారు. రాష్ట్రం నియోజకవర్గంలో అమలు అవుతున్నన్ని పథకాలు దేశంలో ఎక్కడా అమలు కావడంలేదన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తు ఆయా పథకాలను ప్రజలకు వివరించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని ఆయన విమర్శించారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు నిధులు వచ్చాయని చెప్పారు. గోదావరి జలాలతో 365రోజులు చెరువులు నీళ్లు ఉండేలా అన్ని ప్రణాళికలు రూపొందించి ఆ నీటిని అందిస్తున్నటు ఆయన చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలను ఎవరు నమ్మవద్దని ఓట్లకోసం రాజకీయాలు చేసే ఆ పార్టీలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జిల్లా పశువైద్యాధికారి మనోహర్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఎంపీపీలు నల్ల నాగిరెడ్డి, జ్యోతి, బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీవో అశోక్‌కుమార్, మండల పశువైద్యాధికారి శశాంక్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, లబ్ధిదారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలల్లో తెలంగాణ దేశానికే ఆదర్శం

## ప్రతి గడపకు సంక్షేమాన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం

## సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు

## వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్



**మామునూర్ జూన్ 09 ప్రభాతవార్త:**
దేశంలోని ఏ ప్రభుత్వానికి సాధ్యం కాని సంక్షేమ పథకాలు అమలు చేసి నేడు దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేశ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ధశాబ్ది ఉత్సవాల్లో బాగంగా శుక్రవారం మామునూర్‌లో నిర్వహించిన సంక్షేమ సంభరాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా పాల్గొన్నారు ఈ సంధర్బంగా 159 మందికి ఒక కోటి 69లక్షల 67వేల విలువగల్ల చెక్కులను, 25 మందికి సిఎం సహాయ నిధికింద 10లక్షల 47వేల విలువగల చెక్కులను, రెండవ విడుత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో రామవరం గ్రామానికి చెందిన వారకి 10లక్షలు విలువగల 6యూనిట్లను ఐనవోలు మండలానికి 2లక్షలు, హసన్‌పర్తి మండాలానికి చెందిన ముగ్గురికి 3లక్షల బిసి రుణాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఏదో ఇక సంక్షేమ పథకం అందని ఇళ్లు లేదని కెసిఆర్ ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ పథకాలు ఎందరో జీవితాల్లో వెలుగులు నింపాయని అన్నారు. ఆసరా పించన్లు, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాధీ ముబారక్, ధళిత బంధు, కంటి వెలుగు, కెసిఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, గురుకులాలు, ఓవర్సీస్ స్కాలర్ షిప్, బిసిలకు లక్ష రూపాయల వంటి సంక్షమ పథకాలు అమలు చేస్తూ అన్నివర్గాల నాయకులకు సమన్యాయం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. వర్ధన్నపేట నియోజక వర్గంలో అన్నిరాల సంక్షమ పథకాలు కలిపి 2427 కోట్ల 40లక్షల 70వేల రూపాయలు అని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపి పసునూరి దయాకర్, డిసిసిబి చైర్మన్ మార్నేని రవిందర్ రావు, జాయింట్ కలెక్టర్ అశ్విని, మండల నియోజక వర్గ అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# బడిబాట కార్యక్రమానికి చేయూతను ఇవ్వండి

## ప్రభుత్వ పాఠశాలల్లో నిపునులైన ఉపాధ్యాయులు

## ప్రైవేట్ పాఠశాలల మోహంతో ఆర్థికభారం

## సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాయిత మాధవ రెడ్డి



**వేలేరు జూన్ 09 ప్రభాతవార్త:**
ప్రైవేట్ పాఠశాలల మోహంలో పడి ఆర్దిక భారంలో పడొద్దని ప్రభుత్వ పాఠశాలల్లో నిపుణులైన ఉపాధ్యాయులు ఉంటారని వారిచే నాణ్యమైన విధ్య అందుతుందని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు వేలేరు సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం వేలేరులోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల హెచెఎం నాగకుమారి ఆధ్వర్యంలో విధ్యార్ధులతో ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలతో కూడిన డిజె పాటలు మాటలతో కరపత్రాలతో బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా కాయిత మాధవ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిపునులైన ఉపాధ్యాయులు ఉంటారని నాణ్యతమైన విధ్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లం విధ్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు ఫౌష్టికాహారం స్కూల్ యూనిఫాం అందుతుందని తెలిపారు. డిజిటల్ క్లాసులతో పాటు డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, అందమైన తరగతి గదులు అన్ని రకాల వసతులు ఉన్నాయని అన్నారు. మండలంలోని ప్రజలు పార్టీలకు అతీతంగా నాయకులు మేధావులు ప్రజాసంఘాలు ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ తిరుమల, సిఆర్పి మొగిళి చర్ల శ్రీనివాస్, జడ్పిహెచ్ఎస్ ఉపాధ్యాయులు వీరయ్య, గడ్డి శ్రీనివాస్, శ్రీను విధ్యానంద్, రాజన్న, సారయ్య, బొల్లం కుమారస్వామి, ఉమాదేవి, స్వరూప, రాధిక, ఎంపిపిఎస్ వేలేరు ఉపాధ్యాయులు విజయ, మాధవి, అటెండర్ అంకుశావలి, తదితరుల పాల్గొన్నారు.

# పేదవారి ఇంట కేసిఆర్ సంక్షేమ సిరుల పంట

## తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికే దిక్సూచి

## దేశమంతా కేసిఆర్ పరిపాలన వైపే

## లబ్ధిదారులకు చెక్కులు యాదవులకు గొర్రెల పంపిణి

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం జరిగిన తెలంగాణ సంక్షేమ దినోత్సవ కార్యక్రమం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని జిఎంగార్డెన్స్‌లో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఆనాడు యావత్తు తెలంగాణను కేసిఆర్ ఒక్కతాటిపై తీసుకొచ్చి సకల జనులు సమ్మెతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి చావు వరకు వెళ్లి తెలంగాణ రాష్ట్రం సాధించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేసిఆర్ ఇస్తున్న 2016 పెన్షన్లు, గొర్రెల పంపిణి, కళ్యాణలఒక్మి, షాదిముబారక్ లాంటి మరెన్నో సంక్షేమ పథకాలు రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు అందించడంతో దేశ ప్రజలు కేసిఆర్ పరిపాలన వైపే మొగ్గు చూపుతున్నారు. తెలంగాణ సర్కారు కేసిఆర్ అన్ని వర్గాలకు అండగా ఉంటూ చేతి వృత్తులు చేసుకునే 16 కులాల వారికి లక్ష రూపాయలు అందించబోతుందని ముఖ్యంగా ప్రతి పేదోడి ఆరోగ్యాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నామని తూర్పు నియోజకవర్గంలోనే 2వేల ఇండ్లు నిర్మించి అతి త్వరలో అర్హులైన పేదలకు అందిస్తామని అలాగే గృహలక్ష్మి, చేనేత, ఒంటరి మహిళ, రైతన్నలకు రైతుబంధు బీమా లాంటి ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందిస్తున్న ఏకైక సర్కారు కేసిఆర్ సర్కారు అని సూచించారు. కేసిఆర్ నాయకత్వాన్ని ఆయన చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను దేశం కోరుకుంటుందని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాల వారు కోరుకుంటున్నారు. రాష్ట్ర రైతుల గోస తీర్చి ప్రాజెక్టుల ద్వారా అన్నపూర్ణ రాష్ట్రంగా మార్చిన కేసిఆర్ వెంట మునందరం నడపాలని తెలంగాణ రాష్ట్రంలో నేడు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ గత 67 సంవత్సరాలు పాలించిన ఇతర పార్టీ నాయకులకు ఇందుకు సాధ్యం కాలేదని ఇన్ని పథకాలు ఎందుకు ఇవ్వలేదని ఈ వేదికపై ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ, సురేష్, ఆర్డీవో మహేందర్, డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, డివిజన్ల అధ్యక్షులు ముఖ్య నాయకులు, సంబంధిత శాఖ అధికారులు పోలీస్ ఉన్నతాధికారులు, ఆర్పీలు, అంగన్‌వాడిలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





# విసీ చేతుల మీదుగా జాంబ పురాణం పుస్తకావిష్కరణ

## డాక్టర్ నోముల రాజుకు ప్రముఖుల ప్రశంసలు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
జగమంత ఒకటే అనే తత్వంతో రూపొందిన జాంబ పురాణం అస్పృశ్యత అసమానతలు లేని సమాజాన్ని నిర్మిండచానికి మాదిగలు, మాదిగ అశ్రీత కథకులు ఎక్కు పెట్టిన ఆయుధమని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య తంగే డు కిషన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం హైదారబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం వి.సి చాంబర్లో గ్రేటర్ వరంగల్‌కు చెందిన ప్రముఖ రచయిత డాక్టర్ నోముల రాజు రచించిన జాంబపురాణం పరిశోధన గ్రంథం వివిధ కథకుల కథలు తులనాత్మక ఆధ్యాయనం అనే జాంబాపురాణం పుస్తకావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విసి తంగేడు కిషన్‌రావు పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించి విచ్చేసిన ప్రముఖులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య కిష్‌రావు మాట్లాడుతూ ఈ తెలుగు నేలపై ఈ నాటికి వ్యక్తిగత విలువలకై సమజ స్థాపనకై జాంబ పురాణం పోరాడుతూనే ఉంటుందని భవిష్యత్తులో కూడా సమాజ ఉన్నతి కోరుతూ అభినందించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాల్గొని తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య బట్టు రమేష్ మాట్లాడుతూ జాంబ పురాణం సిద్దాంత గ్రంథం తన పర్యవేక్షణలో వచ్చిందని జాంబవంతునికి దేవ, దానవ, యక్ష కిన్నెర కింపురుష, నాగ, గరుడ మొదలైన జీవరాశుల పుట్టుకకు గల సంబంధాలు విలువలు తెలిపే విలువైన పుస్తకమని, సమస్త మానవాళికి, దేవుడికి గల సంబంధం ముఖ్యంగా బాంధవ్యాలను ఇందులో వివరించని రచయితల డాక్టర్ రాజు అభినందనీయుడని అతను చేసిన కృసి గొప్పదని కొనియారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కోట్ల హనుమంతరావు, ఆంధ్రప్రదేశ్ విభాగం ప్రత్యేక అధికారి ఆచార్య నిరీక్షణ బాబు, విశ్రాంత ఆచార్యులు కే.మురళీకృష్ణ తదితరులు పాల్గొని డాక్టర్ నోముల రాజును అభినందించారు.

# కూడళ్ల అభివృద్ధి పనులలో వేగం పెంచండి

## జీడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
గ్రేటర్ నగరంలోని జరుగుతున్న పలు జంక్షన్ల అభివృద్ధి పనులలో వేగం పెంచాలని జీడబ్ల్యూఎంసి కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు.

శుక్రవారం టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నగరంలో ఏర్పాటు చేస్తున్న పలు జంక్షన్లను పరిశీలించి సుందరీకరంగా ఏర్పాటు చేయుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ నగరంలో 8 ప్రాంతాల్లో కొనసాగుతున్న జంక్షన్ల అభివృద్ధి సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపస్థితిలో ఉన్న స్థలంలో అత్యంత సుందరీకరంగా తీర్చిదిద్దే విధంగా జంఒక్షన్‌లను అభివృద్ధి చేయాలన్నారు. ఎంజిఎం జంక్షన్‌ను కమీషనర్ పరిశీలించి ఒక పక్క డాక్టర్, నర్సు, పెషెంట్ పైలాన్, మరో పక్క సఫాయి అన్నకు సలాం పైలాన్ ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. అదేవిధంగా కొత్తవాడ జంక్షన్‌లో కొండ లక్ష్మణ్‌బాపూజి చేనేత చేనేతన్న, విగ్రహాలు ఏర్పాటు చేయాలని వెంకట్రామ జంక్షన్, ఎస్ఎన్ఎం క్లబ్ జంక్షన్, ఏనుమాముల బాలాజీ జంక్షన్‌లను పరిశీలించి జంక్షన్‌లను సుందరీకరించడంతో పాటు కొత్త తరహా ప్లాంట్లెను, శిల్పాలను ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, కృష్ణరావు, సిపి వెంకన్న, సీఎం హెచ్‌వో రాజేష్, ఈఈలు శ్రీనివాస్, సంజయ్‌కుమార్, స్మార్ట్ సిటి పిఎం ఈ ఆనంద్, వోలేటి తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

# విద్య ద్వారానే సమాజం జాగృతి అవుతుంది

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

స్టేషన్‌ఘన్‌పూర్, జూన్ 9 ప్రభాతవార్త : విద్యవల్లనే సమాజం జాగృతి అవుతుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం డివిజన్‌కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి అలాగే ఇతర సంక్షేమ శాఖల సౌజన్యంతో స్థానిక ఆర్డీవో కృష్ణవేణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా కులవృత్తులను గౌరవిస్తూ వారి జీవనోపాధికి పలు పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. కులవృత్తిలో భాగంగా బీసీ కులాలకు వందకోట్లు కేటాయించి నియోజకవర్గానికి 50మంది లబ్ధిదారులకు



చెక్కులు అందచేయడం జరిగిందన్నారు. డివిజన్ కేంద్రానికి మహిళ డిగ్రీ కళాశాల మంజూరైందన్నారు. మినీ డైరీ కింద 540మందికి నాలుగు బర్రెల చొప్పున అందించడం జరిగిందన్నారు. విదేశాలలో చదువుకునే వారికి 20లక్షలు ఆర్థికసాయం అందించడం జరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో 1100మంది దళితులకు దళితబంధు ఇస్తామని సీఎం కేసీఆర్ చెప్పడం జరిగిందన్నారు. అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వస్తాయని తెలిపారు. నియోజకవర్గంలోని 148గ్రామాలు తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా తెలుసుకుంటున్నానని చెప్పారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకవస్తే అవి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకపోయి వాటి పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, డీపీఎం రాజేంద్రప్రసాద్, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, చిట్లజయశ్రీ, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఏసీపీ రఘుచందర్, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, సర్పంచ్ సురేష్, సీఐ రాఘవేందర్, డీఎల్‌పీవో వెంకటప్రసాద్, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గుర్రం రాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## టీఎస్ యుటీఎఫ్ ప్రచార జాత

పాలకుర్తి, జూన్ 9 ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం టీఎస్ యుటీఎఫ్ జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పాలకుర్తి, చెన్నూరు, విస్నూరు, ఈరవెన్ను, గూడూరు, బొమ్మెర గ్రామాలలో బడిబాట ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకోసం ఖాళీలను భర్తీచేయడంతోపాటు మౌళిక వసతులకు ఉద్దేశించిన మన ఊరు మన బడి అన్ని పాఠశాలలకు విస్తరింప చేయాలని, పనులు త్వరగా పూర్తిచేయాలని కోరారు. ప్రభుత్వం విద్య, వైద్యాన్ని ఉచితగా నాణ్యంగా అందించినప్పుడు ప్రజల జీవన స్థితిగతులు మెరుగు అవుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం టీఎస్ యుటీఎఫ్ పనిచేస్తుందని దానిలో భాగంగానే స్వచ్ఛందంగా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి యాకయ్య, సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు, రంజిత్‌కుమార్, శ్రీనివాసరావు, చిక్కుడు శ్రీనివాస్, వీరమల్ల బాబయ్య, రమేష్, ముషీర్‌ఖాన్, ఎం.కృష్ణమూర్తి, జి.కనకయ్య, నర్సయ్య, ఉప్పలయ్య, నవీనన పాల్గొన్నారు.

## నేడు సుపరిపాలన దినోత్సవం..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు(శనివారం) తెలంగాణ సుపరిపాలన దినోత్సవంలో జిల్లాలోని జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బందితో కలిసి పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. 10న ఉదయం 10గంటలకు సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ నాన్ ఏసీ గార్డెన్‌లో సుపరిపాలన దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, జిల్లాలోని ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, రెవెన్యూ, తదితర శాఖలు వారియొక్క ప్రగతి నివేదికలతో ఫ్లెక్సీలు ప్రదర్శించాలని శాఖల పునర్వ్యవస్థరీకరించిన తీరుతెన్నులను వీటి ప్రభావం వల్ల ప్రజా జీవితంలో వచ్చిన మెరుగుదలపై సందేశాన్ని వినిపించాలన్నారు. జిల్లాలోని అధికారులు తమ సిబ్బందితో కలిసి సుపరిపాలన దినోత్సవంలో పాల్గనాలని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠాపన

చిల్పూర్, జూన్ 9 ప్రభాతవార్త : చిల్పూర్ మండలంలో గ్రామ దేవత అయినటువంటి బొడ్రాయిని శుక్రవారం ప్రతిష్ఠాపన చేయడం జరిగిందని పూజారి సంతోష్ శ్రీ అన్నారు. అలాగే ప్రతి ఇంటి ఆడపడుచులు అందరు రాగిబిందెతో నీళ్ల పోసి వారి ఇంటిని కాపాడుకోగలిగారని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏదునూరి రవీందర్, ఎంపీటీసీ కంకటి రవీందర్, ఉపసర్పంచ్ కంకటి రాజన్న, సమ్మక్క, సారక్క చైర్మన్ మోతె శ్రీను, బొడ్రాయి కమిటీ చైర్మన్ గంగుల సంపత్‌రెడ్డి, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రూప్-I పరీక్షా కేంద్రాలను తనిఖీచేసిన జిల్లా కలెక్టర్



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తనిఖీ చేశారు. శుక్రవారం సాయంత్రం అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తోకలిసి జనగామ పట్టణంలోని తేజస్విని జూనియర్ కళాశాల, ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం

పాలకుర్తి, జూన్ 9 ప్రభాతవార్త : రైతులకు గిట్టుబాటు ధరపెంచిన సందర్భంగా మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ దామోదర్‌రెడ్డితో మాట్లాడుతూ రైతు ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని రైతు బాంధవ్యుడు ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. వడ్లకు మద్దతు ధర 2203రూపాయలకు పెంచడం అభినందనీయం అని, పెసర్లు, పత్తి, మక్కజొన్న, కందులపై గిట్టుబాటు ధరకల్పించడంలో బీజేపీ ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తుందన్నారు. ఒక ఎకరాకు సరాసరిన 20వేల రూపాయలకు రైతులకు ప్రత్యక్షంగా లాభం చేకూరుస్తుందని అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల మంజూరు చేయడం హర్షణీయం అని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు శ్రీమాన్, మండల శాఖ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, రవికుమార్, నిరంజన్‌రెడ్డి, శ్రావణ్, రామారావు, దుంపల సంపత్, పెనుగొండ సోమేశ్వర్ పాల్గొన్నారు.



# దేవాదుల సృష్టికర్త నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత కడియం

రఘునాథపల్లి, జూన్ 9 ప్రభాతవార్త : దేవాదుల సృష్టికర్త నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అని జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మారజోడు రాంబాబు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సోషల్‌మీడియా ప్రతినిధుల సమావేశంలో కడియం యువసేన సోషల్‌మీడియా మండల అధ్యక్షుడు వడ్లకొండ శివప్రసాద్ అధ్యక్షత వహించగా వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో ప్రతి పనికి ఒక రేటు నిర్ణయించి కమిషన్లు తీసుకుంటు బీఆర్ఎస్‌పార్టీ పేరును చెడగొడుతున్న ఎమ్మెల్యే రాజయ్యను ఇంటికి సాగనంపాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో సాగునీరు లేకపోవడంతో రైతులు పంటలు పండించలేక ఆత్మహత్యలు చేసుకునే వారున్నారని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం



కేసీఆర్ దేవాదుల ద్వారా గ్రామాల్లోని ప్రతి చెరువును నింపడంతో నేడు మూడు కారులు పంటలు పండించుకుని రైతులు ఆర్థికంగా ఎదుగుతున్నారని అన్నారు. కడియం శ్రీహరి మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాడని, ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉంటూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల వద్ద పైసా ఆశించకుండా వారికి అందిస్తు మచ్చలేని మనిషిగా కడియం పేరు తెచ్చుకున్నాడని ఆయన గుర్తుచేశారు. కడియం శ్రీహరిని విమర్శించిన బీఆర్ఎస్ పార్టీపై బురదచల్లే విధంగా మాట్లాడిన, పోస్టులు పెట్టిన వారిని సోషల్ మీడియా ప్రతినిధులు తిప్పికొట్టి తగిన బుద్ధిచెప్పాలని ఆయన సూచించారు. ఈనెల 12న హన్మకొండలో కడియం శ్రీహరియువసేన ఆధ్వర్యంలో జరిగే సోషల్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గొరిగెల, నాయకులు సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, భూక్య హుస్సేన్, కొంకిస్ ప్రకాష్‌రెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్, ఉత్తపు సత్యనారాయణ, శివరాత్రి కొమురయ్య, గైని శ్రీనివాస్, రమేష్, సురేందర్‌రెడ్డి, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 పరీక్షకు పదిహేను నిమిషాల ముందేరావాలి

- షూస్ వేసుకొని రాకూడదు
- 8.30గంటల నుంచి లోనికి అనుమతి
- సీసీకెమెరాలతో అభ్యర్థి కదలికలను గమనింపు
- జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలి
- సెంటర్ల పరిధిలో 144సెక్షన్
- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షకు పదిహేను నిముషాల ముందే గేట్లు మూసివేస్తామని కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. ఈనెల 11వ తేదీన జిల్లాలో జరుగనున్న గ్రూప్-1 పరీక్ష నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ సమావేశ హాల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. జిల్లాలో పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 8.30గంటల నుంచి 10.15వరకు లోనికి అనుమతిస్తామని, ఆ తరువాత వచ్చిన వారిని ఎట్టి పరిస్థితుల్లో కూడా పరీక్షకు పంపించే పరిస్థితి ఉండదన్నారు. 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే పరీక్ష సమయంలోఎవరిని ఒక్క నిముషం ముందు కూడా బయటకు పంపించరాదన్నారు.

**- 3,140మంది అభ్యర్థులు.. 14సెంటర్లు..:**

జిల్లాలో 3140మంది అభ్యర్థులు పరీక్ష రాయనుండగా 14సెంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఏబీవీ జూనియర్ కళాశాల, ఏబీవీ డిగ్రీ కళాశాల, ఏకశిల పబ్లిక్ హైస్కూల్, సెయింట్ మేరీస్ ఇలా రెండు పేర్లున్న సెంటర్లు సైతం ఉన్నాయని, అభ్యర్థులు తికమకకు గురికాకుండా చూసే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. పరీక్షరాసేందుకు వచ్చే అభ్యర్థుల కోసం ఆర్‌టీసీ చౌరస్తా, నెహ్రూపార్కు, రైల్వేస్టేషన్, బస్టాండ్ తదితర ప్రధాన కూడళ్లలో హెల్ప్‌డెస్క్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు రెండుగంటల ముందుగానే ఆయా రూట్లలో ఆర్‌టీసీ బస్సు సర్వీసులు నడిపించాలని కోరడం జరిగిందన్నారు.

**- సెంటర్ల వద్ద 144సెక్షన్ అమలు..:**

సెంటర్ల వద్ద పరీక్ష సమయం ముగిసే వరకు 144సెక్షన్ కొనసాగుతుందని, పట్టణంలో ప్రతి జిరాక్స్ మూసివేయాలని ఆదేశించారు. ఎక్కడా కూడా ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పోలీసుశాఖ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి సెంటర్‌కు ఇద్దరు ఏఎన్ఎంలు అందుబాటులో ఉండి వైద్యసేవలు అందిస్తారన్నారు. అభ్యర్థులు పరీక్షకు వచ్చే క్రమంలో ఐడెంటి కార్డు ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర వాటిని వెంట తెచ్చుకోవాలని, హాల్ టికెట్‌పై తప్పులు, ఫోటో రానిపక్షంలో మూడు ఫోటోలతో కూడిన గెజిటెడ్ అధికారి సంతకంతో ధ్రువీకరించి తీసుకరా వాలన్నారు. బాల్‌పెన్ను రకంలో బ్లూ లేదా బ్లాక్‌రకం తెచ్చుకోవాలన్నారు. అలాగే వాటర్‌బాటిల్, వాచ్, ఎలక్ట్రానిక్ పరికరాలు, షూస్, ఎక్కువగా బంగారు ఆభరణాలు లేకుండా చేసుకోవాలన్నారు. సాంప్రదాయ బంగారు ఆభరణాలను మినహాయిస్తామన్నారు. పరీక్ష నిర్వహణ కోసం ఒక్కో సెంటర్‌లో 11మంది ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్, లైజన్ ఆఫీసర్, క్లర్క్, అటెండర్ పర్యవేక్షణ చేస్తారన్నారు. హెల్ప్ డెస్క్‌లతో పాటు పరీక్ష సెంటర్ల వద్ద హాల్‌టికెట్ నంబర్లు కనిపించేలా బిగ్‌సైజ్‌లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్-6303928718 ఏర్పాటు చేశామని, దానిని సంప్రదిస్తే సరిపోతుందన్నారు.

# టుకె రన్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



*పాలకుర్తి, జూన్ 9 (ప్రభాతవార్త) :*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలకేంద్రంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు జూన్ 12వ తేదీనాడు ఉదయం 6గంటలకు నిర్వహించబోయే 2కె రన్ వాల్‌పోస్టర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, డిప్యూటీ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఏసీపీ శ్రీనివాసరావులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐ విశ్వేశ్వర్, పాలకుర్తి, దేవరుప్పుల ఎస్ఐలు శ్రీకాంత్, రమేష్‌నాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

**-ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని జనగామ ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం జనగామ నియోజకవర్గస్థాయి తెలంగాణ సంక్షేమ సంబరాల కార్యక్రమం భ్రమరాంబ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అన్నారు.



ఈసందర్భంగా ట్రాన్స్ జెండర్స్ ఇద్దరికి రూ.50వేల చొప్పున, కులాంతర వివాహాలు చేసుకున్న మూడు జంటలకు రూ.2.50లక్షల చొప్పున అందచేశారు. అలాగే గొర్రెల పంపిణీ ఆరు యూనిట్లు రూ.లక్షా 30వేల చొప్పున, బీసీ రుణాలు లక్ష చొప్పున ఇద్దరికి చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా ఇండ్ల స్థలాలు అందచేశామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, ఏపీడీ నూరుద్దీన్,. నియోజకవర్గ స్థాయి అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

# నేడు జిల్లాకోర్టులో జాతీయ లోక్ అదాలత్

*జనగామ టౌన్, జూన్ 9 (ప్రభాతవార్త) :*



జనగామ జిల్లాకోర్టులో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నేడు(శనివారం) ఉదయం 10గంటల నుంచి నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్మన్, ప్రధాన జిల్లా కోర్టు న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ, కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో సామరస్యంగా పరిష్కరించుకోదగిన కేసులలో రాజీపడదగ్గ చెక్‌బౌన్స్ కేసులు, క్రిమినల్, సివిల్ వివాహ, కుటుంబ తగాదా కేసులు, మోటారు వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్‌కేసులు, ఎలక్ట్రిసిటి కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర కేసులను కూడా పరిష్కరించుకోవాలని తెలియచేశారు. ఈ అవకాశాన్ని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనగామ జిల్లా ప్రజలు ఏమైనా కేసులు రాజీపడాల్సినవి ఉంటే నేడు జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో పాల్గొని రాజీపడదగ్గ కేసులన్నింటిని క్లోజ్ చేసుకోవడానికి సహకరించి మీ కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు.

# జాతీయస్థాయిలో సత్తాచాటిన చెన్నూరు క్రీడాకారులు

*పాలకుర్తి, జూన్ 9 (ప్రభాతవార్త) :*




ఈనెల 6,7,8తేదీలలో అనంతపురం(ఏపీ)లో జరిగిన 13వ జాతీయస్థాయి మినీ, సబ్ జూనియర్ బాలబాలికల సాఫ్ట్ బాల్ చాంపియన్‌షిప్ పోటీలో తెలంగాణ టీమ్ అండర్-11 బాలుర విభాగంలో ద్వితీయ స్థానం, బాలికల విభాగంలో తృతీయస్థానం, అండర్-13 బాలబాలికలు తృతీయస్థానం మండలంలోని చెన్నూరు క్రీడాకారులు జాతీయస్థాయిలో సత్తాచాటారు. ఈ చాంపియన్ షిప్‌లో మండలంలోని చెన్నూరు గ్రామానికిచెందిన బాలబోయిన స్నైలిక(అండర్-13) జోడు మనస్విశ్రీ అరకల శ్రీసాయిలు(అండ్ 11విభాగం)లో ముగ్గురు క్రీడాకారులు తెలంగాణ టీమ్‌కు ప్రాతినిథ్యం వహించారు. ఈ క్రీడాకారులు డీవైఎస్‌వో అధికారిగోపాల్‌రావు చెన్నూరు వ్యాయామ ఉపాధ్యాయుడు బాలబోయిన సందీప్ ఆధ్వర్యంలో శిక్షణ పొంది జాతీయ స్థాయిలో పథకాలు సాధించారు. పథకాలు సాధించిన క్రీడాకారులను జడ్పీటీసీ శ్రీనివాసరావు, చెన్నూరు గ్రామ సర్పంచ్ పి.పార్వతి రాజేశ్వరరావు, ఎంపీటీసీ పుస్నూరి కళింగరావు, ఉపేందర్, దొంతమల్ల గణేష్ నరేష్, సంతోష్ , నరేష్, నోముల శ్రీకాంత్, సాయి పలువురు అభినందించారు.

# గుర్తుతెలియని వ్యక్తులచే బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీల చించివేత

*చిల్పూర్, జూన్ 9 (ప్రభాతవార్త) :*

చిల్పూర్ మండలంలో లింగంపల్లిలన గ్రామంలో 7నుంచి 10వ తేదీ వరకు జరుగుతున్నటు వంటి దుర్గమ్మ బొడ్రాయి ఉత్సవాలు 10న లింగంపల్లి గ్రామానికి ఎమ్మెల్సీ కడియంశ్రీహరి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కడియం కోసం స్వాగతం ఫ్లెక్సీలు ఏర్పాటు చేయగా, కొందరు గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి వాటిని చించివేసినట్లు కడియం శ్రీహరికి చెందిన అభిమానులు పేర్కొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఘనంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

*భూపాలపల్లి, జూన్09, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఏఎస్ఆర్ గార్డెన్స్‌లో శుక్రవారం సంక్షేమ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉత్సవాలను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, ట్రైనీ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. గడచిన ప్రభుత్వ హయాంలో 70 రూపాయల పెన్షన్ ఇస్తే నేడు వృద్ధులు, వితంతువులు, చేనేత, బీడి కార్మికులకు రూ. 2016, వికలాంగులకు రూ. 3016 అందిస్తున్నామన్నారు. సీఎం కేసిఆర్ మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, రైతుబంధు, రైతు భీమా, మన ఊరు మన ప్రణాళిక, అమ్మఒడి, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసిఆర్ కిట్, ఆరోగ్యలక్ష్మి, గృహలక్ష్మి పథకం, ఆసరా పెన్షన్, గొర్రెల పంపిణీ, చేనేత మిత్ర, దళిత బంధు వంటి అనేక పథకాలను అమలు చేసి దేశంలో అగ్రగామిగా నిలవటం జరిగిందని వివరించారు. విద్య, వైద్య, సాగునీటి రంగంలో సైతం విప్లవాత్మక మార్పులను తీసుకువచ్చి రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా ముందుకు తీసుకుపోవటం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంను చేపట్టారు.



## బస్ సేవల మెరుగు కోసం విలేజ్ బస్ ఆఫీసర్‌ల నియామకం

*భూపాలపల్లి, జూన్09, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంతాల్లో బస్ సర్వీసులను మరింత మెరుగైన సేవలను అందించటం కోసం గ్రామాల్లో విలేజ్ బస్ ఆఫీసర్‌లను నియమించటం జరిగిందని భూపాలపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి వెల్లడించారు. బస్ డిపోలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపికైన విలేజ్ బస్ ఆఫీసర్‌లకు డ్రస్ కోడ్‌ను భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డితో కలసి డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బస్ సర్వీస్ సేవలను మరింత పెంచటం కోసంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలను అందించటం కోసం సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. బస్ సర్వీస్ పనితీరుతో పాటు ఆర్టీసి యాజమాన్యం అందజేస్తున్న రాయితీలను ప్రజలకు అవగాహన కల్పించటం కోసం ఈ కార్యక్రమం దోహద పడుతుందని అన్నారు. ఆర్టీసి యాజమాన్యం తలపెట్టిన ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో డ్రైవింగ్‌లో ఉచిత శిక్షణ

*భూపాలపల్లి, జూన్09, ప్రభాతవార్త*

భూపాలపల్లి సింగరేణి ఆధ్వర్యంలో ఉచితంగా వోల్వో డంపర్ ఆపరేటర్‌కు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఓపెన్‌కాస్టు ఓబిలో వోల్వో డంపర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు నిరుద్యోగులైన యువకులకు ఉచితంగా శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు. సింగరేణి కార్మికుల పిల్లలు, పదవి విరమణ పొందిన వారి పిల్లలు వోల్వో ట్రైనింగ్ కోసం ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 18 నుండి 35 ఏళ్లలోపు కలిగి, పదవ తరగతి చదివి, హెవి గూడ్స్ వెహికిల్స్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి మూడు సంవత్సరాల అనుభవం కలిగిన వారు ఈనెల 15లోపు ఎంవిటిసీలో ధరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఈనెల 10న ఉచిత ఆధార్ శిభిరం

*భూపాలపల్లిరూరల్, జూన్09, ప్రభాతవార్త*

గణపురం మండలంలోని బుద్ధారం గ్రామ పంచాయతీలో ఈనెల 10న ప్రత్యేక ఆధార్ శిభిరంను నిర్వహించటం జరుగుతుందని భూపాలపల్లి పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ భూక్య విజయ్ తెలిపారు. ఈ ప్రత్యేక ఆధార్ శిభిరంలో కొత్త ఆధార్ నమోదు, 5 నుండి 15 ఏళ్ల దాటిన పిల్లల బయోమెట్రిక్ అప్‌డేట్, ఆధార్‌కు మొబైల్ లింక్, చిరునామా మార్పు, ఫోటో మార్పిడి, బయోమెట్రిక్ అప్‌డేట్ మరియు ఆధార్ తీసుకోని పది సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా తమ ప్రస్తుత చిరునామాను అప్డెట్ చేసుకోవాలని సూచించారు.

## టీయుడబ్ల్యూజే(ఐజేయు) ద్వితీయ మహాసభలు

*భూపాలపల్లి, జూన్09, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ద్వితీయ మహాసభలు ఈనెల 11న భూపాలపల్లి పట్టణంలో నిర్వహించటం జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు సామంతుల శ్యాం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని సింగరేణి సివిల్ కాంట్రాక్టర్ అసోసియేషన్ భవనంలో నిర్వహించే ఈ మహాసభలకు ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, నంగునూరి శేఖర్, విరహత్‌అలీ, దొంతు రమేష్, గాడిపల్లి మధు, దాసరి క్రిష్ణారెడ్డి, యూసుప్‌బాబు, అడ్డగోడ రాజేష్, గడ్డం రాజు, వల్లాల వెంకటరమణ, గుంటి విద్యాసాగర్, వేముల నాగరాజు, బొల్లారం సదయ్య తదతరులు హాజరు కానున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని 11 మండలాలకు చెందిన జర్నలిస్టు మిత్రులు సకాలంలో హాజరు కావాలని సామంతుల శ్యాం కోరారు.

## జామాయిల్ మొక్కల పెంపకానికి బీపీఎల్ కంపెనీ ప్రోత్సాహం

*ములకలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :*




భద్రాచలం పేపర్‌బోర్డు రైతులకు జామాయిల్ మొక్కల పెంపకం కోసం ఉచితంగా ఇస్తున్నట్లు ప్లాంటింగ్ ప్రాంతీయ మేనేజర్ జితేందర్‌కుమార్ అన్నారు. శుక్రవారం తిమ్మంపేటలో జరిగిన జామాయిల్ రైతుల అవగాహన సదస్సులో ఆయన రైతులకు జామాయిల్ పెంపకంపై అవగాహన కల్పించారు. ఇప్పటివరకు రైతులు జామాయిల్ మొక్కలు కొనుగోలు చేసి సొంత ఖర్చులతో సాగుచేశారని, ప్రస్తుతం బీపీఎల్ కంపెనీ ఈ ఏడాది నుంచి రైతులకు ఉచితంగా మొక్కలు అందిస్తుందని తెలిపారు. అంతేకాకుండా ప్రోత్సాహకంగా ఎకరానికి రూ.4500 రైతులకు అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సత్యంపేట క్వారీలో అక్రమ మట్టిరవాణా

**-ఏడు ట్రాక్టర్లు, ఒక 110 మిషన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు**

*ములకలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని సత్యంపేట శివారులో ఏర్పాటైన క్వారీలో అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న 110 మిషన్, ఏడు ట్రాక్టర్లను ములకలపల్లి పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. అటవీ ప్రాంతంలో క్వారీలో అక్రమంగా మట్టి రవాణా సాగిస్తున్న కొందరిపై పోలీసులకు సమాచారం అందడంతో ఎస్సై సాయికిషోర్‌రెడ్డి సిబ్బందితో కలిసి వెళ్లి ఒక జేసీబీతో పాటు ఏడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు.

## బస్టాండ్‌లో విలేజ్ ఆఫీసర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వనమా

*కొత్తగూడెం టౌన్, జూన్ 9 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం బస్టాండ్‌లో విలేజ్ ఆఫీసర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. వినూత్న కార్యక్రమాలు చేపడుతూ టీఎస్ఆర్టీసీని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని అన్నారు. ఆర్టీసీ అభివృద్ధి కోసం, కార్మికులు నిరంతరం కృషి చేస్తున్నారని, కార్మికుల సంక్షేమం కోసం సీఎం ఎంతో తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు, ఎస్‌టీఐ సంజన రాణి, ఎంసీ జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసానికి ఇద్దరు బలి

**-రూ.50వేలు మాయం**

*ములకలపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :*

నిత్యం ఆన్‌లైన్ మోసాలపై సోషల్ మీడియా వేదికగా అమాయకులను టార్గెట్‌గా చేసుకుని మోసగాళ్లు రకరకాల పేరుతో మోసాలకు తెగబడుతున్నారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మోసానికి గురయ్యారు. లింగంపల్లి మధు, శ్యామంతుల లక్ష్మి ఇద్దరు బంధువులు. ముందు లక్ష్మి ఫోన్‌కు అపరిచిత వ్యక్తి ఫోన్ చేసి మీ కుటుంబ నియంత్రణ కోసం ప్రభుత్వం డబ్బులు కేటాయించింది. మీ అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తామని చెప్పాడు. అకౌంట్ నెంబర్ కానీ, ఫోన్ పే కానీ చెప్పమని అడిగాడు. ఈ క్రమంలో లక్ష్మి తన నెంబర్‌కు ఫోన్‌పే ఉందని చెప్పింది. వెంటనే ఫోన్‌కి మెస్సేజ్ లింక్ వచ్చింది. అది ఓపెన్ చేస్తే డబ్బులు జమ అవుతాయని చెప్పాడు. లక్ష్మీ రెండు సార్లు ఓపెన్ చేసింది. డబ్బులు జమకాలేదని చెప్పడంతో ఇంకా వేరే ఎవరిదైనా నంబర్ ఇవ్వమని అడిగాడు. వెంటనే లక్ష్మి తనకు తన మేనమామ మధుకి కాల్ కలిపి వారిని మాట్లాడాలని చెప్పింది. ఈ క్రమంలో మోసగాడు లక్ష్మి ఫోన్ హోల్డ్‌లో ఉంచి మీ కోడలికి హెల్త్ ఇన్సూరెన్స్ పెండింగ్‌లో ఉంది. అని చెప్పి లింక్ పంపిస్తామని ఓపెన్ చేస్తే పని అవుతుందని చెప్పారు. వెంటనే మధు ఆ లింక్ ఓపెన్ చేశాడు. క్షణాల్లో మధు అకౌంట్‌లో ఉన్న రూ.30వేలు, లక్ష్మి అకౌంట్‌లో ఉన్న రూ.20వేలు మాయం అయ్యాయి. ఇంకేముంది మోసపోయామని గ్రహించిన బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయండి

*కొత్తగూడెం టౌన్, జూన్ 9 - ప్రభాతవార్త:*

ఆదివారం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో జరిగే సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ సలహాదారు దమ్మాలపాటి శేషయ్య కోరారు. జీకేవోసీ, పీవీకే 5 గనుల్లో కార్మికులను కలిసి ప్రచారం చేశారు. వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. సింగరేణి కార్మికుల డిమాండ్లు అనగా సొంతింటి పథకం, కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను వారికే సొంతం చేయాలని, లేదా 250 చదరపు గజాల ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. గట్టయ్య, నాగేశ్వర్‌రావు, కుమారకృష్ణ, ఉన్నారు.

# సంక్షేమ పథకాల్లో తెలంగాణ నెంబర్ వన్

*మరిపెడ, జూన్9, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగాలలో నెంబర్‌వన్‌గా నిలిచిందని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంక్షేమ సంబరాలు అంబరాన్నంటాయి. నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇండ్ల పట్టాలు లబ్ధిదారులకు అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్‌తో కలసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో హన్మంతుని గుడిలేని ఊరు, బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకం అందని ఇల్లు లేవనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రతి కుటుంబంలో ఎదో విధంగా



లబ్ధిపొందిన వారే ఉన్నారన్నారు. దేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. రైతులకు రైతుబంధు ద్వారా పది విడుతల్లో 65లక్షల మంది రైతు ఖాతాల్లోకి 65వేల కోట్ల రూపాయలు జమచేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. రైతులకు 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, అందిస్తూ సబ్సిడి రుణాలు, ఆసరా పెన్షన్‌లు, రైతుభీమా, కులవృత్తుల వారికి చేయూతనిస్తున్న ఏకైక పార్టీ బిఆర్ఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్



శారధరవీందర్, మున్సిపల్ చైర్మన్ సిందూరకుమారి, మాజి ఒడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజి ఎంపిపి వెంకన్న, వైస్ ఎంపిపి గాదె అశోక్‌రెడ్డి, తహశీల్దారు పిల్లి రాంప్రసాద్, ఎంపిడివో కె.దన్‌సింగ్, ఏపిఎం రాములు, మండల ప్రత్యేక అధికారి సుధాకర్, వివిధ మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఆర్ఐలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 12న టుకే రన్

*మహబూబాబాద్, జూన్9, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 12న ఉదయం 6గంటలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లో ఎన్‌టిఆర్ స్టేడియం నుండి, మరిపెడ మండలంలో కార్గిల్‌సెంటర్ నుండి టుకే రన్ ప్రారంభమవుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శుక్రవారం ఎర్కొన్నారు. ఈ ర్యాలీని విజయవంతం చేసేందుకు డోర్నకల్ నియోజకవర్గంలోని సంబందిత మండలాలైన డోర్నకల్, మరిపెడ, కురవి, దంతాలపల్లి, నర్సింహులపేట, తొర్రూరు పెద్దవరంగ మండలాలకు సంబందించిన 8,9,10, ఇంటర్మీడియెట్ విద్యార్థులు, మండలానికి సంబందించిన పిఈటి, పిడిలు ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపల్స్, ప్రధానోపాద్యాయులు చోరవ తీసుకొని విద్యార్ధులతో సకాలంలో కార్గిల్‌సెంటర్‌కు చేరుకోవాలన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి సంబందించిన మండలాలైన గూడూరు, కేసముద్రం, మహబూబాబాద్, నెల్లికుదురు, గంగారం, బయ్యారం, గార్లకు సంబందించిన ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాలు, పిడిలు, పిఈటిలు సకాలంలో ఎన్‌టిఆర్‌స్టేడియంకు చేసుకోని టుకే రన్‌ను విజయవంతం చేయాలని కోరారు.

## దశాబ్ధి ఉత్సవాల్లో తిరుగుబాటు

*కురవి, జూన్9, ప్రభాతవార్త*

మండలంలోని చంద్యాతండా గ్రామంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు చేసే అర్హత ఎవరికి లేదని బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు రాందాస్ శుక్రవారం వాదించాడు. దీంతో ప్రజాప్రతినిధులు నీకు సంబందం లేదంటూ అతనికి హెచ్చరికలు జారీ చేశారు. రాందాస్ మాట్లాడుతూ.. అభివృద్ధికి నోచుకొని తమ గ్రామంలో ఉత్సవాలు నిర్వహించోద్దన్నారు. వాటర్‌ప్లాంట్ నిర్మించి దాదాపు మూడు సంవత్సరాలు కావోస్తున్నా ఇప్పటికీ ప్రజలకు త్రాగునీటి సౌకర్యం లేదన్నారు. కొన్ని రోజులు రూ.5కి క్యాన్ చొప్పున పోయ్యగా ఇటీవల కాలంలో అది పూర్తిగా బంద్‌చేశారన్నారు. గ్రామప్రజలకు నీరు కావాలంటే ఇప్పుడు కిలోమీటరు దూరంలో ఉన్న తట్టుపల్లికి వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇన్ని అవస్థలుపడుతున్న ప్రజల సమస్యలు పట్టించుకొని మీరు ఏం అభివృద్ధి చేశారని గ్రామంలో దశాబ్ధి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. గ్రామంలో హరితహారం మొక్కలు ఎక్కడా కనిపించడంలేదంటూ, పెరుకే క్రీడాప్రాంగాణం బోర్డు పెట్టారని ఆడుకోవడానికి సరిపడ ప్రదేశం కూడా లేదని వాపోయాడు.

## జమీన్, జవాబ్ సభను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్9, ప్రభాతవార్త*



మానుకోటలో మాకు జాగ కావాలి అనే నినాదంతో తలపెట్టిన జమీన్ జవాబ్ సభను జయప్రదం చేయాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్ సారధి కోరారు. శుక్రవారం సంబందిత కరపత్రాలను నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సకల జనులు పోరాడి సాదించుకున్న తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలు జరుపుకుంటున్న వేళ పేద ప్రజల ఆత్మగౌరవ సొంతింటికల సాకారం చేసేవిధంగా ప్రభుత్వం భూమిలేని వారికి ఇంటి స్థలాలు పంచాలన్నారు. వేలాది ఎకరాల ప్రభుత్వ భూమి అంగబలం, అర్ధబలం, అధికార బలం ఉన్న వారి చేతుల్లో ఉందని దానిని పేదప్రజలకు పంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, వెలుగు శ్రావణ్, మాలోత్ రవీందర్, వికాస్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా తెరాస ప్రభుత్వం



*గార్ల, జూన్9 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతు అన్నివర్గాల ప్రజల అభివృద్ధియే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తుందని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన సంక్షేమశాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలలో ఆమే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా ముస్తీం మైనార్టి సంక్షేమశాఖ ద్వారా మంజూరైన కారును లబ్దిదారుడు అఫ్జల్‌ఖాన్‌కు కారును అందజేశారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు అన్ని వర్గాల ప్రజలకు నిధులను కెటాయిస్తు వారి అభివృద్ది కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులైన లబ్దిదారులకు అందేవిధంగా అదికారులు చర్యలు తీసేకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, మండల రైతుబంధు సమితి అద్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, మండల నాయకులు, తదితరులున్నారు.

## సివిల్ ఆసుపత్రిలో ముగ్గురు ప్రత్యేక వైద్యులు నియామకం

*గార్ల, జూన్9 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మరో ముగ్గురు ప్రత్యేక వైద్యులను జిల్లా వైద్యాధికారులు నియామకం చేసినట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ టి.రాజేష్ తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి తెవాలనే లక్ష్యంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు జనరల్ సర్జన్ విభానికి వైద్యులు డాక్టర్ వినిల్‌రెడ్డి, ఛాతిఫిజిషియన్ విభాగానికి వైద్యులు డాక్టర్ సతీష్, చర్మవ్యాధుల విభాగానికి వైద్యులు డాక్టర్ అర్జున్,లను జిల్లా వైద్యాధికారులు నియమించినట్లు తెలిపారు. మండల ప్రజలు సంబందిత వైద్యుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ టి.రాజేష్ సూచించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్, డాక్టర్ హన్మంతరావు, తదితరులున్నారు.

## కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మాటల ప్రభుత్వలే

*నర్సింహులపేట,జూన్ 9, ప్రభాతవార్త*

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మాటల ప్రభుత్వలే తప్ప, ప్రజలకు పనిచేసే ప్రభుత్వాలు కాదని కాంగ్రేస్ పార్టీ యువజన విభాగం నాయకులు చిర్ర సతీష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పడమటిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....గత ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారన్నారు. ఇప్పటికైన ఎన్నికలప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ నాయకులు వెంకన్న, సోమయ్య,శ్రీనివాస్, ఉపేందర్,సుత్తి పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య - మన పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించాలి

*మహబూబాబాద్ రూరల్, జూన్9, ప్రభాతవార్త*



ఈ విద్యాసంవత్సరం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని అమనగల్ గ్రామంలో సర్పంచ్ పూజారి మంగమ్మ ఉపాద్యాయులతో కలసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాద్యాయులు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని పిల్లలకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు పాఠశాలల్లో కల్పించడం జరుగుతుందని తల్లిదండ్రులు ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని కోరారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్‌తోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, మధ్యాహ్న భోజనం ఇలా అనేక సౌకర్యాలు కల్పించడమే కాకుండా విద్యలో మెరుగైన ఫలితాలు సాదించడం జరుగుతుందన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో వేలాది రూపాయలు ఫీజు రూపంలో చెల్లించి ఇబ్బందులు పడొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు బాలాష్టి రమేష్, తండా సదానందం, కారుపోతుల యుగేందర్, ఎం.శ్రీనివాస్, ఎ.రామాచారి, ఎండి. ఉస్మాన్, ఎస్ హైమ, ఎస్‌కె. షమీమ్, జి.అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి



*మహబూబాబాద్, జూన్9, ప్రభాతవార్త*

తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని మానుకోట ఉద్యమకారుల ఐక్యవేదిక నాయకులు ఎండి.అహ్మద్‌ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్‌జిల్లాకేంద్రంలో అమరవీరుల స్థూపం ఏర్పాటు చేసిన వారు అసలైన ఉద్యమకారులను మరిచి ఉద్యమ ద్రోహుల పేర్లు పెట్టారని ఆరోపించారు. స్టీరింగ్‌కమిటీ సభ్యులు దార్ల శివరాజ్, ఇనుగుర్తి సుధాకర్‌లు మాట్లాడుతూ.. కోట్లాడి, కేసులపాలై, లాఠీదెబ్బలు తిని జైలుకు పోయిన ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి 10సంవత్సరాలు కావోస్తున్నా నిజమైన ఉద్యమకారులకు ఎలాంటి అభివృద్ధి ఫలాలు అందలేదని వాపోయారు. సమస్యల పరిష్కారానికై ఈ నెల 12న కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి 16న సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించి 21న ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సభను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అమరవీరుల స్థూపం తప్పుల తడకగా ఉందని నిజమైన ఉద్యమకార్ల పేర్లకు బదులుగా తెలంగాణ ద్రోహుల పేర్లను పెట్టారని ఆరోపించారు. త్వరలో అమరవీరుల స్థూపం ఏర్పాటు చేసి అమరుల కుటుంబ సభ్యులతో ఆవిష్కరణ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పుచ్చకాయల రామకృష్ణ, సిరిపురం వీరన్న, పొన్నాల యుగందర్, గుంజె హన్మంతు, ఖయ్యుమ్, కైరంకొండ రాము, రాము, అశోక్ పాల్గొన్నారు.

## ముగిసిన బొడ్రాయి ప్రతిష్టాపన ఉత్సవాలు

*కురవి, జూన్9, ప్రభాతవార్త*

గత ఐదు రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న కురవి బొడ్రాయి పునప్రతిష్టాపన ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. బొడ్రాయి సందర్భంగా కురవి మండలకేంద్రం మొత్తం పండుగ వాతావరణం నెలకొంది. బొడ్రాయి ఊరేగింపు, ఆడబిడ్డలు నీళ్ల పోయడం, పాత బొడ్రాయి వెలికితీయడం, నూతన బొడ్రాయి ప్రతిష్టాపన తదితర కార్యక్రమాలతో బొడ్రాయి పండుగ సంపూర్ణంగా ముగిసింది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చొటుచేసుకోకపోవడంతో పోలీస్, అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకున్నారు. బొడ్రాయి ఉత్సవాల సందర్భంగా డై అండ్ నైట్ క్రికెట్ టోర్నీ నిర్వహించారు. విజేతలకు బహుమతల ప్రధానోత్సవం చేశారు.

# ప్రాజెక్టులు కట్టి నీళ్ళదింస్తున్న నాయకుడు సిఎం కేసిఆర్

**-ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్**

**-సంక్షేమాలపై ముఖ్య మంత్రి దృష్టి పెట్టారు**

**-అడిషనల్ కలెక్టర్ డేవిడ్**

**- భారీగా తరలివచ్చిన లబ్దిదారులు**

*నెల్లికుదురు, జూన్ 9, ప్రభాతవార్త*







ప్రాజెక్టులు కట్టి తెలంగాణకు నీళ్ళదింస్తున్న మహానాయకుడు ముఖ్యమంత్రి కేసిఆర్ అని స్ధానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో బాగంగా 9వ రోజు మహాబాద్ నియోజకవర్గ స్ధాయి సంక్షేమ దినోత్సవంను రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు భోనాలు, బతుకమ్మ, డిజె చప్పుల్ల మధ్య ఘనస్వాగతం ఫలికారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్షేమాలు పొందిన లబ్దిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... స్వాతంత్ర్య వచ్చి 75సంవత్సరాలైన ప్రజలకు సంక్షేమాలు చేరలేదన్నారు. ఈ 75సంవత్సరాల్లో దశాబ్దాల కాలం పాలించిన కాంగ్రేస్, 17 సంవత్సరాలు పాలించిన టిడిపి పార్టీలు తెలంగాణను ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. కానీ ఈ దశాబ్ద కాలంలో కేసిఅర్ ముఖ్య మంత్రిగా తెలంగాణను అభివృద్ధిలో పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ దూసుకుపోతుం దన్నారు. తెలంగాణ దళితులకు ఏలాంటి షురిటీలు లేకుండా, మద్య దళారులు లేకుండా డైరెక్టుగా బ్యాంక్‌ల ద్వార దళితబందు అమలు చేసి తెలంగాణలోని ఎన్నో కుటుంబాలకు ఆర్ధిక ఎదు గుదల చేస్తున్న నాయ కుడు ముఖ్యమంత్రి కేసిఅర్ అన్నారు. రాష్ట్రంలో 3 6 వ ం ద ల గ్రామపంచాయతీల్లో ఎస్టీలకు రిజర్వేషన్ ఇవ్వడంతో నేడు సర్పంచ్‌లుగా ఉన్నారంటే సిఎం ఘనతే అన్నారు. ఈ నెల 24 నుండి ముఖ్య మంత్రి ఆదేశాలతో పోడు భూములకు పట్టాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం నీటితో గొలుసుకట్టు చెరువుల అనుసందానంతో గ్రామాల్లోని అన్ని చెరువులను నింపుతూ పల్లెల్లో పాడి పంటలను పెంపొందిస్తున్న నాయకుడు కేసిఅర్ అన్నారు. త్వరలో పంట నష్టపోయిన రైతులకు పంటనష్ట పరిహారం ఎకరాకి రూ.10వేల చోప్పున అందివ్వనున్నట్లు తెలిపారు. సంక్షేమాలకోసం పాటుపడ్తున్న కేసిఅర్‌ను మరోసారి ముఖ్యమంత్రి కావాలంటే తాను ఎమ్మెల్యే మూడోసారి గెలిచి మంత్రిగా చూడాలన్నా మీరంత ప్రభుత్వానికి మద్దతుగా ఉండి గెలిపించుకోవల్సిన బాద్యత మీదని, మిమ్మల్ని అభివృద్ధి పథపంలో నడిపించే బాద్యత నాదని అన్నారు. అనంతరం పలువురికి వివిద సంక్షేమ పథకాల లబ్దిదారులకు చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమం అనంతరం వేలాధిగా తరలివచ్చిన లబ్దిదారులకు భోజన వసతి కల్పించగా, ఎమ్మెల్యే లబ్దిదారులకు దగ్గరుండి భోజనం వడ్డిస్తున్న విధానం పరిశీలిస్తూ, ఓ వికలాంగ లబ్దిదారుని ఎమ్మెల్యే భోజనం స్వయంగా తినిపించడం పలువురి హృదయాలను కదిలించింది.

### సంక్షేమాలపై ముఖ్య మంత్రి దృష్టి పెట్టారు : అడిషనల్ కలెక్టర్ డేవిడ్

ముఖ్యమంత్రి కేసిఅర్ మొదటినుండి ప్రజాసంక్షేమాలపై దృష్టిపెట్టి ప్రజలకు సంక్షేమాలను అందిస్తున్నారని, కాళేశ్వరంతోపాటు పలు ప్రాజెక్టులను కట్టి లిప్టు ఇరిగేషన్ ద్వార అన్ని జిల్లాలకు నీటిని ముఖ్యమంత్రి అందిస్తున్నారన్నారు. అందువల్లనే ఒకప్పుడు 80వేల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిని ఈ తెలంగాణలో నేడు 2లక్షల 40వేల మెట్రిక్ టన్నుల దాన్యంను రైతులు పండిస్తున్నామన్నారు. ఒకప్పుడు గ్రామాల్లో ఎండాకాలంలో నీరు లేకపోవతే మేము ఏ గ్రామానికి సమావేశాలకు పోయిన ఖాళీ బిందెలతో మహిళలు నీరు అందించండని అడిగేవారిని, కానీ నేడు అపరిస్ధితి పూర్తిగా మారిపోయిందన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో మౌళిక సదుపాయాలు అంటే స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, పల్లెప్రకృతి వనాలు, నూతన గ్రామపంచాయతీ భవనాలను కటించి మౌళిక సదుపాయాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమాలను చెప్పుకుంటూ పోతే ఎన్ని గంటలైనా చెప్పవచ్చునన్నారు.

### ప్రభుత్వ కార్యక్రమమా..? ప్రచారసభ నా ! :


నియోజకవర్గ స్ధాయి సంక్షేమ దినోత్సవంను రెవిన్యూశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు పూర్తి స్ధాయిలో అజామాయిషీ చేయలేకయారని, ప్రభుత్వ తరుపున ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు కానివారు, వివిద మండలాల పార్టీ అధ్యక్షులు వేదికపై ఆశీన్నులు కావడం, వేధిక మీద ఉండాల్సి న ముఖ్య అధికారులు, ప్రజాప్రతిధులు కింద ఉండటం, కింద ఉండాల్సి న వారు వేదికపై ఉండటం రెవిన్యూ అధికారులు పూర్తి స్ధాయిలో భారస ప్రచారసభగా నిర్వహించారని పలువురు అరోపిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ సీతామహాలక్ష్మి, స్ధానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు, జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి, మహాబాద్ జడ్పిటీసి ప్రియాంక, రైతు బందు జిల్లా అధ్యక్షులు బాలాజీ నాయక్, ఆర్డిఓ కోంరయ్య, మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, స్ధానిక తహశీల్దార్ యోగీశ్వర్‌రావు, ఎంపిడిఓ శేషాద్రీ, వివిద మండలాల అధికారులు, వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, శ్రీరామగిరి పీఏసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనిల్‌గౌడ్, స్ధానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, స్ధానిక ఎంపిటీసి వాణిశ్రీనివాస్, సర్పంచ్ నల్లాని నవీన్‌రావు, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, నియోజకవర్గంలోని అయా మండలాల సంక్షేమ పథకాల లబ్దిదారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం వాగ్ధానాలపై స్పష్టమైన వైఖరిని తెలియజేయాలి

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గత ఎన్నికల సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాకు వచ్చిన సిఎం కెసిఆర్ ఇచ్చిన వాగ్ధానాలపై స్పష్టమైన వైఖరిని తెలియజేస్తూ ప్రకటన చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల సొంతింటి కలను నెరవేర్చాలని, వారి రెండు గుంటల భూమి ఇవ్వాలని, మారు పేర్లపై పని చేసే కార్మికులకు వారి సొంత పేర్లపై రెగ్యూలరైజ్ చేయాలని, నూతన ఆరు అండర్ గ్రౌండ్ గనులను ఒకే రిమోట్ బటన్ నొక్కి ఇంకా ప్రారంభానికి నోచుకోలేఇన గనులను ప్రారంభించాలని, సింగరేణి కార్మిక ఉద్యోగి డిపెండెంట్ల వయస్సును 40 సంవత్సరాలకు పెంచాలని, కార్మిక కుటుంబాలకు మిషన్ భగీరథ నీళ్లను సరఫరా చేయాలని, సింగరేణికి, విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన దాదాపు 22వేల కోట్ల రూపాయల బకాయిలను వచ్చే విధంగా ఆ సంస్థల అధికారులను ఆదేశం చాలని, వారసత్వ ఉద్యో గాల్లో అందరికీ అవకాశం కల్పించాలని, మెడికల్ అన్‌ఫిట్ నిబంధనలను సడలించాలని డిమాండ్ చేశారు.

# తొర్రూరు వార్త

## మా భూములు మాకు ఇవ్వండి

**- ఆర్డీవో కార్యాలయం వద్ద ఎక్లాసూర్ దళితుల ఆందోళన**

*మంథని - ప్రభాతవార్త*



మండలంలోని ఎక్లాస్‌పూర్ గ్రామశివారులోని 32 సర్వేనంబర్‌లో 30 సంవత్సరాల క్రితం దళితులకు పట్టాలుఇచ్చి నేడు తెలంగాణ దశాబ్ది వేడుకల పేరుతో తమ పట్టాలను రద్దు చేసి ఇతర కులాలవారికి కేటాయించటాన్ని నిరసిస్తూ శుక్రవారం గ్రామానికి చెందిన దళితులు ఆర్డీవో కార్యలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్లాస్‌పూర్ గ్రామ శివారులోని 32 సర్వేనంబర్‌లో 30 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం నిరుపేద దళితులను గుర్తించి వారికి నివాశస్ధలాలను కేటాయించిందని ఆనాడు పట్టాలు ఇచ్చిన భూమి సక్రమంగా లేకపోవటంతో చదును చేసుకుంటు దళితులు తమ భూమిని కాపాడుకుంటున్నారని వారు తెలిపారు. తమకు కేటాయించిన స్థలంలో ఏలాంటి ఇంటినిర్మాణాలు చేసుకో లేదని సాకు చూపెడుతూ తమకు ఇచ్చిన పట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో కొత్తవారికి కేటాయించాన్ని వారు ఖండించారు. తమకు కేటాయించిన స్థలం 5.30ఎకరాలు ఉండగా దానిలో కేవలం మాలలకు కేటాయించిన 2ఎకరాల స్థలాన్ని మాత్రమే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఇతరులకు పంపిణీ చేస్తుందని వారు ఆరోపిస్తున్నారు. తమకు కేటాయించిన స్థలాన్ని ప్రభుత్వం తిరిగి తీసుకుని ఇతరులకు పట్టాలు ఇవ్వటాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తమకు కేటాయించిన భూములను ప్రభుత్వం లాక్కొంటే తాము చూస్తూ ఊరుకోమని అవసరమైతే ప్రాణ త్యాగం చేసైన తమ భూములను తాము దక్కించుకుంటామని వారు పేర్కొన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ చొరవచూపి తమకు న్యాయం చేయాలని కోరుతూ వారు ఆర్డీవో కార్యాలయం ఏవో కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన జంజర్ల శేఖర్ జంజర్ల సమ్మయ్య, జంజర్ల శంకర్, జంజర్ల రాములు, లక్ష్మణ్, పసరగొండ మల్లేవ్, ఆర్ల శంకరయ్య, ఎరుకల గట్టయ్య, మాదరి గట్టయ్య, జంజర్ల బానమ్మ, ధాంక సుగుణ, ధాంక శంకర్‌తో పాటు పలువురు దళితులు పాల్గొన్నారు.

## సిఎం కెసిఆర్ పర్యటన నేపథ్యంలో అరెస్టులు

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*

సిఎం కెసిఆర్ మంచిర్యాల పర్యటన నేపథ్యంలో పెద్దపల్లి హనుమాన్ నగర్‌లోని ఇంటిలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డిని, నాయకులను శుక్రవారం పెద్దపల్లి పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ అరెస్ట్ చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రైతులకు వరి ధాన్యంలో న్యాయం చేయక సిఎం కెసిఆర్‌కు వణుకు పుట్టి బిజెపి నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడం ఆయన విజ్ఞతకే వదిలేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో ఆయనకు ప్రజలు, రైతులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అరెస్ట్‌లో బిజెపి నాయకులు భయపడరని అన్నారు. అరెస్టయిన వారిఓల నాయకులు ఠాకూర్ రామ్ సింగ్, మండల పార్టీ అధ్యక్షులు పరుస సమ్మయ్య, జిల్లా నాయకులు జంగా చక్రధర్ రెడ్డి, పల్లె సదానందం, బిజెపి మైనారిటీ మోర్చ జిల్లా అధ్యక్షులు ఎండి. ఫహీం, శ్రీనివాస్, వడకాపురం ఆనంద్, బండ కరుణాకర్, నూనేటి వెంకటేష్ తదితరులున్నారు.

## శిక్షణ పొందిన చిన్నారులకు టీషర్ట్స్ పంపిణీ

*కొత్తగూడెం, జూన్ 9 - ప్రభాతవార్త:*



గత నెల రోజులుగా వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగుల పిల్లలకు, మాజీ సింగరేణి ఉద్యోగుల పిల్లలకు పరిసర ప్రభావిత ప్రాంత పిల్లలకు స్థానిక ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో నిర్వహించబడుతున్న ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని ఏరియా అడిషనల్ జీఎం సామ్యూల్ సుధాకర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌లు పాల్గొని శిక్షణ పొందిన వారికి టీషర్ట్స్ అందించారు. శిక్షణ శిబిరంలో పాల్గొని శిక్ష ణ పొందిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అజయ్‌కుమార్, రాజశేఖర్, వినయ్, రాజు, భరత్, పి.శ్రీనివాస్, శిక్షకులు పాల్గొన్నారు.

## సీఈఆర్ క్లబ్ సభ్యులకు గిప్టులు పంపిణీ

*కొత్తగూడెం, జూన్ 9 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ సీఈఆర్ క్లబ్‌లో సభ్యత్వం కలిగి ఉండి సత్తుపల్లి జేవీఆర్ వోసీకి బదిలీ అయిన క్లబ్ మెంబర్లకు సంబంధించిన గిప్టులను టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి అందించారు. శుక్రవారం జేవీఆర్‌వోసీలో కార్మికులను కలుసుకున్నారు. వారికి ఈ గిప్టులను అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, జేబీ మోహన్, రామలక్ష్మణ్‌రెడినడ, మోరె రమేష్, రమేష్, తీగల క్రాంతికుమార్, ఉపేంద్రాచారీ, యూసఫ్, లక్ష్మీనర్సమ్మ, సామంతుల శంకర్, ఎస్‌డీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ లైటింగ్ సమస్యపై వినతి

*చంద్రుగొండ, జూన్ 9 - ప్రభాతవార్త:*

చంద్రుగొండ ప్రభుత్వ కార్యాలయాల్లో వెలుతురు సరే.. సెంట్రల్ లైటింగ్ వెలుతురు సమస్యపై సీపీఎం చంద్రుగొండ మండల కమిటీ సభ్యుడు పెదినదని వేణు మాట్లాడుతూ... గతంలో అనేకమార్లు ఆందోళనలు పోరాటాలు నిర్వహించినా సందర్భంలో ఒకసారి వెలిగించి కొన్ని రోజులు వెలిగిన తర్వాత మరలా ఆరిపోయయాని, మళ్లీ వెలిగే పరిస్థితి లేదని, దశాబ్ది ఉతనసవాలు కాదు ప్రమాదాలు జరగకుండా జాతీయ రహదారిపై వెలుతురు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం సమస్యతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీవోకు అందించారు. సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయకపోతే రోడ్డును దిగ్బంధనం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, గోగుల తిరుమలరావు, దాసరి సీతారాములు, బాలికుంట సీపీఎం గ్రామ కార్యదర్శి చల్లా కృష్ణయ్య, రాయి రాజా, అప్పరి నాగేశ్వరరావులు ఉన్నారు.

## వంట కార్మికుల పెండింగ్ బిల్లుల చెల్లించాలి

### జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన జంపాల

*ములుగు, జూన్ 9, ప్రభాతవార్త :*

వంట కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన పథకం వంట కార్మికులు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ వంట కార్మికులకు 9 నెలలుగా కోడి గ్రుడ్డు బిల్లు, వంట బిల్లులు, గౌరవ వేతనం అందలేదని తెలిపారు. ఇన్ని నెలలు పెండింగ్ ఉంటే వంట ఎలా చేస్తారని ఆయన ప్రశ్నించారు. మెనూ చార్జీలు పెంచకుండా సరుకులు కాంట్రాక్టర్ ద్వారా పాఠశాలకు సప్లై చేయడానికి సిద్ధం అమవుతున్న విద్యాశాఖ అధికారులు అలా జరుగాలని అనుకుంటే వంట కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నెల 18 వరకు పెంచిన వేతనాలు బకాయిలను, పెండింగ్ బిల్లులను కార్మికుల ఖాతాలో జమచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు సామల రమ, నాయకులు శ్రీనివాస్, కమలక్క, లక్ష్మీ, సుగుణ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల పేరు మీద అధికారులతో ఎన్నికల ప్రచారం

*కొత్తగూడ, జూన్ 9, ప్రభాతవార్త*




దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా లక్షల కోట్లు వెనకేసుకోవడం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రభుత్వం డబ్బుతో, విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారని బిజెపి ములుగు నియోజకవర్గ నాయకుడు భూక్య జవహర్‌లాల్ విమర్శించారు. శుక్రవారం కొత్తగూడ మండల కేంద్రంలో బిజెపి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడి ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు అయిన సందర్భంగా దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13న ములుగు నియోజకవర్గంలో బిజెపి వివిధ మోర్చాల నాయకుల సమావేశంపై సన్నాహక సమావేశం నిర్వహించనున్నామన్నారు. తెలంగాణలో కేసిఆర్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తెలంగాణ రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. కేసిఆర్ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామి కూడా నెరవేర్చలేదని అన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రాష్ట్రంలోని అన్ని గ్రామాల కేంద్రం ప్రభుత్వం నిధులతోటి మాత్రమే అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ములుగు నియోజకవర్గంలో బిజెపి గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చెయ్యాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యఓఉలు వాసం మునిందర్, బిజెపి గిరిజన మోర్చా వనభందు సెల్ రాష్ట్ర కన్వీనర్ బోడ నవీన్‌నాయక్, బిజెపి జిల్లా కార్యదర్శి బిక్షపతి, తిరుపతి, బిజెపి మండల ప్రదాన కార్యదర్శులు, యాదగిరి, మురళి, తోటకూరి మధు, బిజెవైఎం జిల్లా కార్యదర్శి వజ్జ రవి, బిజెపి జిల్లా కార్వయర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జేవీఆర్‌వోసీ కార్మికుల సమస్యలపై సమీక్షించిన టీబీజీకేఎస్ నాయకులు

*కొత్తగూడెం, జూన్ 9 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా జేవీఆర్‌వోసీకి టీబీజీకేఎస్ కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్ వచ్చారు. జేవీఆర్‌వోసీ పీవో వెంకటాచారితో జేవీఆర్‌వోసీ ఉద్యోగుల పీవీ నరసింహారావు కాలనీ సమస్యలైన రోడ్లు డ్రైనేజీలు ఎస్‌టీపీ మొదలగు వాటిపై సుధీర్ఘంగా చరినచంచారు. జీకేవోసీ నుంచి వచ్చిన ఉద్యోగులకు ప్లేడేలు పెంచాలని ఈపీసీసీఎస్‌పీలో రెస్ట్ షెల్టర్ ఏర్పాటు చేయాలని క్యాంటీన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. వీటిపై పీవో వెంకటాచారీ సానుకూలంగా స్పందించి వీలైన త్వరగా పనులు పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేట్ టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ సోమిరెడ్డి, జేవీఆర్‌వోసీ ఇంచార్జి పిట్ కార్యదర్శులు ఉపేంద్రాచారీ, క్రాంతి కుమార్, రమేష్‌బాబు, బ్రాంచి అసిస్టెంట్ కార్యదర్శి మాధవరెడ్డి, కిస్టారం పిట్ సెక్రటరీ మురళి, మోరె రమేష్, జేవీ మోహన్, జేవీఆర్‌వోసీ నుంచి కూన వెంకటేశ్వర్లు, యూసుఫ్, రఫీ, భరత్ శ్రీనివాస్, గుమ్మడి అమ్రోస్, కోటి, సందీప్, నరేందర్, రత్నాకర్ బాబు, ఏవీ రావు, మజీద్, చంద్రశేఖర్, కంచ శ్రీనివాస్, దయాకర్, శ్రీనివాస్ చారీ, వస్తాది రామచంద్ర, కేవీ రావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

*కొత్తగూడెం లీగల్, జూన్ 9 - ప్రభాతవార్త:*



జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ ఆదేశాల మేరకు ఈ నెల 10వ తేదీన జిల్లా కోర్టులో జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి అన్నారు. రాజీపడదగిన సివిల్, క్రిమినల్, మనోవరినత, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు ప్రీలిటిగేషన్ కేసులను రాజీమార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశం అని తెలిపారు. కోర్టులో పరిష్కారం కానీ పెండింగ్ కేసులను ఇరుపక్షాలు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం, ఇరువురు మనసులను గెలుచుకోవచ్చని న్యాయమూర్తి అన్నారు.

## మండల బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడిగా ఇక్బాల్

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 9 - ప్రభాతవార్త:*



లక్ష్మీదేవిపల్లి మండలం మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా ఎండీ ఇక్బాల్‌ను నియమించినట్లు మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వర్లు వెల్లడించారు. ఇక్బాల్‌కు నియామక పత్రాన్ని అందించారు. మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఇక్బాల్ పార్టీ కోసం చేస్తున్న కృషిని గుర్తించి ఆయనకు ఈ పదవిని అప్పగించారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ అత్తగారి సంతాపసభలో పాల్గొన్న కమిషనర్

*కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 9 - ప్రభాతవార్త:*



కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ కాపు సీతాలక్ష్మీ అత్తగారైన హైమావతి అనారోగ్యంతో ఈ నెల 5వ తేదీన మరణించారు. గత ఐదవ రోజులో భాగంగా వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన సంతాప సభలో మున్సిపల్ కమిషనర్ రఘు పాల్గొని చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ - కాపుకృష్ణ దంపతులు, వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, వారి తల్లి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ సత్యనారాయణ, ఏఈ రాము, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ ప్రభాకర్, డీఎంసీ రాజేష్, ఆర్‌ఐ చంద్రయ్య, బిల్ కలెక్టర్ రామయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్, మున్సిపల్ జవాన్లు నవీన్, రవి, లక్ష్మణ్, రామారావు, నరేష్, శ్రీహరి పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో సంక్షేమం, ప్రతి ముఖంలో సంతోషం

## సంక్షేమ రంగంలో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్.. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు



నెల్లికుదురు (తొర్రూరు రూరల్), జూన్ 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ప్రజల ముఖాల్లో సంతోషం కనబడుతుందని, రాష్ట్రంలో ప్రతి ఇల్లు ఎదోరకంగా ప్రభుత్వం నుండి సంక్షేమ పథకం పొందిందే అని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దాయకర్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రాయపర్తి, తొర్రూరు, పాలకుర్తిలలో వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సబ్బండ వర్గాలకు సరిపోయే విధంగా వారి అభివృద్ధిలో భాగమవుతూ అనేక పథకాలు రాష్ట్రంలో అమలవుతున్నాయని వాటిద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగడమే కాకుండా అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమాలను సమంగా అమలుచేస్తూ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా మార్చారన్నారు. మన రాష్ట్రం, నియోజకవర్గంలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడ అమలుకావడంలేదన్నారు. రాష్ట్రం ఏర్పడ్డ పదేళ్లలోనే పథకాలు, అభివృద్ధి వల్ల దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. ప్రగతి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజాజీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చిందన్నారు. నేడు తెలంగాణ అభివృద్ధి సంక్షేమాల్లో ఒక మోడల్‌గా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే ద్యేయంగా రాజనీతిని కనబరుస్తూ పనిచేస్తే ఎలాంటి ఫలితాలు సాదించవచ్చో తెలిపేందుకు తెలంగాణ ప్రగతి ఒక కొలమానం అని మంత్రి పెర్కొన్నారు.

### -జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి:

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర అమోఘమైందని, జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ ఉత్సవాలో భాగంగా జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు దూలం శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జర్నలిస్టుల చిరకాలవాంఛ సొంత ఇల్లు అని సమాజంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిదని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకరావడంలో కీలకపాత్ర పోషిస్తారన్నారు. జర్నలిస్ట్ యూనియన్ ఐజెయు జాతీయ కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు లెనిన్, గాడిపెల్లి మధులు మాట్లాడుతూ.. సమాజంలో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి జర్నలిస్టులు కృషిచేయాలని, నాయకులపై బురుదజల్లె విధంగా చేయరాదని అన్నారు. జర్నలిస్టుల చిరకాలవాంఛ ఇళ్ల పట్టాలకు కృషిచేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, మంత్రి దయాకర్‌రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్‌రావు, ఎలక్ట్రానిక్‌మీడియా జిల్లా అధ్యక్షుడు నాగపురి అశోక్‌గౌడ్, జలగం శేఖర్, దేవరకొండ కృష్ణప్రసాద్, మెరుగు రమేష్‌గౌడ్, మండలపార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, లింగాల వెంకటనారాయణగౌడ్, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి మాంసం పట్టివేత..

## ఒకరి అరెస్టు..కేసు నమోదు

మల్హర్‌రావు, జూన్ 9, ప్రభాతవార్త

అటవీ జంతువులను వేటాడుతున్నారనే పక్కా సమాచారం మేరకు శుక్రవారం మండలంలోని గాదంపల్లి గ్రామంలో వన్యప్రాణి అయిన కొండగొర్రె మాంసాన్ని విక్రయిస్తున్న గాదంపల్లి గ్రామానికి చెందిన రవీందర్‌ను అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి ఒక పల్సర్ ద్విచక్ర వాహనం, కత్తులు, ఉచ్చులను స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసినట్లు కొయ్యూర్ రేంజ్ అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వన్యప్రాణులకు ఎలాంటి ప్రమాదం కల్పించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తాడిచర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, బీట్ అధికారులు పాల్గొన్నారు.



# సంక్షేమానికి స్వర్ణయుగం ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన

## గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్

నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త

సంక్షేమానికి స్వర్ణయుగం ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన అని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌నందు నిర్వహించిన సంక్షేమ సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపి, ఎమ్మెల్యేతో పాటు వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు కేసిఆర్ కుడి భుజం అయినటువంటి నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి సారథ్యంలో అన్ని విధాల అభివృద్ధి చెందుతున్న క్రమం అభినందనీయమన్నారు. ప్రభుత్వంలో ఉన్న అందరి మంత్రులు, ఉన్నతాధికారుల వద్ద వారికున్న సాన్నిహిత్యం మేరకు నర్సంపేటకు కోట్ల రూపాయల నిధులు మంజూరు అవుతున్నాయన్నారు. గిరిజనుల అభివృద్ధి కొరకు వారెంతో కృషి చేస్తున్నారు. ఈ ప్రాంతాన్ని సాగునీటితో సస్యశ్యామలం చేసిన ఘనత పెద్దిదన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతూ కష్టపడే తత్వం ఉన్న ఎమ్మెల్యే మీకు ఉండడం గొప్ప విషయమన్నారు. ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడాలని ఆశిస్తున్న అభివృద్ధికి సంబంధించి మా శాఖ నుండి పెద్దన్నకు అన్ని వేళలా సంపూర్ణంగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందిన విధానాన్ని తెలియజేస్తూ సాగునీరు, సంక్షేమం జోడెడ్లుగా పాలన సాగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఉక్కు సంకల్పంతో నర్సంపేట ప్రగతి బాటలో ప్రయణిస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు లక్షల టన్నుల నిల్వ సామార్థ్యం గల గోదాముల నిర్మాణం. ఒకేసారి 1000 మంది సిట్టింగ్ కెపాసిటి గల పాకాల ఆడిటోరియం, ఇరిగేషన్ సర్క్యూట్ నర్సంపటకు ఓ జలహారం, నర్సంపేట నలు దిక్కులా రెండు పంటలకు సరిపడా సాగు నీరు. రైతులకు శ్రీరామ రక్ష ఎస్సారెస్పీ, మిషన్ కాకతీయ చెరువులకు జలకళ సంతరించుకుందన్నారు. విద్యలో ముందడుగుల ఎడ్యూకేషన్ హబ్‌గా నర్సంపేట. చదువే సైత్యం, డిఫెన్స్ స్టడీ అశోక్‌నగర్ సైనిక్ స్కూల్ 24 గంటల విద్యుత్, పవర్‌ఫుల్ వెలుగు జిలుగులు సబ్బండ సంబురంగా అన్ని కులాలను కమ్యూనిటి హాల్స్, ఔరా అనిపిస్తున్న పట్టణాభివృద్ధి(నయ సిటి నర్సంపేట ) రైతు ఆత్మగౌరవం భవనాలుగా రైతు వేదికలు. అందుబాటులోకి 250 పడకల హాస్పిటల్, 11 కోట్లతో టి దయాగ్నస్టిక్ సెంటర్‌తో పాటు 49 పల్లె దవాఖానలు, కోట్ల రూపాయలతో అంతర్గత, లింకేజ్ రోడ్లతో ప్రగతి బాటలు, 7.750 రైతులకు విద్యుత్ సబ్సిడీ మోటర్లు అందజేత, ఆపత్కాలంలో బరోసా కరోనా కట్టడి దళితుల్లో దరహాసం పాడిగేదెల పంపిణి, గొల్ల కుర్మలకు గొర్ల పంపిణి, చేపల పంపిణి కార్యక్రమంలో మసత్యకారులకు చేయూత, రైతన్నలకు అండగా రైతుబందు రైతు బీమా, స్వయం ఉపాధికి సర్కార్ సాయం దళిత బందు, గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు పొడుకు పట్టాభిషేకం. సివిల్ సప్లే చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఇప్పటి వరకు అభివృద్ధిలో కుంటుపడిన ప్రతీ రంగాన్ని పురోగతిలో నడిపిస్తున్నందుకు గర్విస్తున్నామని తెలిపారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో నర్సంపేట నియోజకవర్గంలో 9 ఏండ్ల క్రితం వివిధ రకాల పెన్షన్‌లకు 80 లక్షల రూపాయలు అప్పటి ప్రభుత్వం ఇస్తుండే కాని ఇప్పుడు 9.28 లక్షల రూపాయలు ప్రతి ఏటా ఇస్తుందన్నారు. దళితబందు పథకం ద్వారా 100 యూనిట్లు పంపిణి, గతంలో పదివేల మంది లబ్ధిదారులకు రూ. 135 కోట్లతో గొర్రెల పంపిణి, మిగిలిన వారికి మళ్లీ సెకండ్ ఫేస్‌లో ఇస్తున్నాం. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖల పరంగా ఉన్న అవకాశాలన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని నేటి కార్యక్రమంలో ముఖ్య అతిథులతో పాటు జడ్పి వైస్ చైర్మన్, ఓడీసీఎంఎస్ చైర్మన్ అన్ని మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, రైతు సమన్వయ సమితి బాద్యులు, అన్ని శాఖల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.






వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
భూపాలపల్లి టౌన్, కాళేశ్వరం, మహదేవ్‌పుర్
జనగామ జిల్లా
జాఫర్‌ఘడ్, స్టేషన్‌ఘన్‌పూర్, తరిగొప్పుల, దేవరుప్పల, నర్మెట, పాలకుర్తి రూరల్
మహబూబాబాద్ జిల్లా
తొర్రూరు టౌన్, దంతాలపల్లి, పెద్దవంగర
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364